నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 18, సెప్టెంబర్ 2023 16 పేజీలు



# నవరాత్రి ఉత్సవాలకు గణనాథులు సిద్ధం

- ముడి సరుకుల ధరల పెరుగుదలతో పెరిగిన విగ్రహాల ధర
- విక్రయదారులకు తగ్గుతున్న ఆదాయం





వివిధ రూపాలలో ఉన్న గణనాథుడు

నేరేడుచర్లటౌన్, ప్రభాతవార్త : ఇంటింటా వాడవాడలా జరుపుకునే వినాయక చవితి పండగ సందర్భంగా విక్రయదారులు, తయారీదారులు గణపతి విగ్రహాలను సిద్ధం చేశారు. ఈ నెల 18న వినాయక చవితి పండుగ జరుపుకోవాలని వేద పండితులు నిర్ణయించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాల అమ్మకం కోసం సుమారు 6నెలల క్రితం నుండే తయారీదారులు విగ్రహాల తయారీ చేపట్టి స్థానిక హుజూర్‌నగర్‌రోడ్డులో ప్రత్యేక షెడ్ ఏర్పాటు చేసి విక్రయాలు చేపట్టారు. 2లో

# సాయుధ పోరాట యోధుల త్యాగాలు మరువలేనివి

- తెలంగాణ అభివృద్ధి దేశానికే ఆదర్శం
- జాతీయ సమైక్యత దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి






**ప్రభాతవార్త సూర్యాపేట :** తెలంగాణ సాయుధ పోరాటంలో యోధుల త్యాగాలు మరువలేనివని వారి త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. మంత్రి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. సాయుధ పోరాట యోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూస్వామ్య రాచరికపు వ్యవస్థను రూపుమాపి అమరులైన పోరాట యోధుల వీరత్వాన్ని మంత్రి కొనియాడారు. చాకలి అయిలమ్మ, దొడ్డి కొమరయ్య మరణంతో ఉవ్వెత్తున ఎగిసిన సాయుధ పోరాటం తెలంగాణ పేరును ప్రపంచంలోనే మారుమోగేలా చేసి చరిత్రలో నిలిచిందన్నారు. 2లో...

# ఆయన వస్తానంటే.. ఈయన వద్దంటున్నారు..!

- గ్రీన్ సిగ్నల్ వస్తుందా..? లేదా..?
- ట్రయాంగిల్ ఫైట్ తప్పదా..!!





**నల్లగొండ టౌన్ ప్రభాతవార్త :** ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ తెలంగాణ రాజకీయాలు హీట్ ను పుట్టిస్తున్నాయి. అయితే మ్మడి నల్గొండ జిల్లాలోని ఓ నియోజకవర్గంలోని పాలిటిక్స్ ఆసక్తికరంగా మారాయి. అధికార పార్టీకి చెందిన ఓ నేత పార్టీ మారాలని అనుకుంటే... అటువైపు ఉన్న నేత అడ్డుకుంటున్నారన్న చర్చ జోరుగా జరుగుతోంది. మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలకు వేదిక కాబోతుంది తెలంగాణ. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ ఆ మూడ్ లోకి వెళ్లిపోయాయి. వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తూ పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి.

2లో..

# విజయభేరికి భారీగా తరలిన జనం

- ఆర్టీసి బస్సులు ఏర్పాటు
- ర్యాలీలతో హోరెత్తిన గ్రామాలు, పట్టణాలు
- జనసమీకరణపై దృష్టి సారించిన ఎంపిలు



2లో...

**ప్రభాతవార్త సూర్యాపేట :** కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయభేరి సభ విజయవంతానికి భారీగా జనాన్ని తరలించారు. ఆదివారం హైద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ నిర్వహించగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి జనాన్ని తరలించడంలో కాంగ్రెస్ నాయకులు సఫలీకృతమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఉమ్మడి నల్లగొండలోని 12 నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులను, జనాలను తరలించారు. ఇబ్బందులు తలెత్తకుండా ఈసారి ఆర్టీసి బస్సులు కూడా ఏర్పాటు చేశారు. ఆయా నియోజకవర్గాల నుంచి 300 వరకు ఆర్టీసి బస్సులతో పాటు ఇతర వాహనాలను సైతం తరలించారు. రహదారులన్నీ రద్దీతో నిండిపోయాయి.

# సాయుధ పోరాట యోధుల త్యాగాలు మరువలేనివి

మొదటి పేజీ తరువాయి

హైద్రాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో తెలంగాణలో రాచరికం ముగిసి పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిపాలన ప్రారంభమైందన్నారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. 1956లో జరిగిన రాష్ట్రాల పునర్విభజన ప్రక్రియలోభాగంగా తెలంగాణ ప్రజల మనోభీష్టానికి వ్యతిరేకంగా తెలంగాణ ఆంధ్రను కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసందన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికై ఉద్యమం ప్రారంభమైందన్నారు. 2001 లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యం వహించి ముందుకు నడవడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రం విద్యుత్, వ్యవసాయం, పారిశ్రామిక తదితర రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించిందన్నారు. సూర్యాపేట జిల్లా అభివృద్ధిలో ముందుందన్నారు. పోరాట యోధుల కుటుంబాలను, స్వాతంత్ర్య సమరయోధులను అమరవీరుల కుటుంబాలను మంత్రి సన్మానించారు. జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక కావడంతో సర్పంచ్‌లు, కార్యదర్శులను అభినందించారు. అవార్డులను అందజేశారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించి ప్లాస్టిక్ రహిత సమాజానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.




సమైక్యత దినోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి

పంచాయతీరాజ్, డిఆర్‌డిఒ, ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. 8 మంది వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. మట్టి వినాయక ప్రతిమలను అధికారులు, సిబ్బందికి పంపిణీ చేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, వై.వెంకట్‌రెడ్డి, జడ్‌పి వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, జడ్‌పిటిసి బిక్షం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, సిఈఒ సురేష్, డిఆర్‌డిఒ కిరణ్‌కుమార్, సిపిఒ వెంకటేశ్వర్లు, డిఈఒ అశోక్, డిఎస్‌పి నాగబూషణం, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజయభేరికి భారీగా తరలిన జనం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా జాతీయ రహదారి 65పై ట్రాఫిక్ పెరిగింది. నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ సభ్యులు నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రె డ్డి జనసమీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. అంతేకాకుండా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతిరెడ్డి, పాల్వాయి స్రవంతి, ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తమతమ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలను జనాన్ని సమీకరించడంలో చేసిన కృషి ఫలించింది. గ్రామాల్లో, పట్టణాల్లో ర్యాలీలు చేపట్టి తుక్కుగూడెం సభకు తరలివెళ్లారు. ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న జిట్టా బాలకృష్ణారెడ్డి సైతం వాహనాలను ఏర్పాటు చేసి జనసమీరణ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్కొక్క నియోజకవర్గం నుంచడి 5 వేల పై చిలుకు జనాన్ని తరలించినట్లు సమాచారం. గత పది రోజులుగా విజయభేరి విజయవంతంపై మండల, నియోజకవర్గాల, పార్లమెంట్‌రీ నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలశంఖారావం పూరిస్తున్న ఈ సభకు సోనియాగాంధీ, మల్లికార్జున్‌ఖర్గే, పలు రాష్ట్రా ల నుంచి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు , అగ్రనాయకులు హాజరయ్యారు. పార్టీ శ్రేణుల్లో విజయభేరి సభ జోష్ నింపింది. సోనియాగాంధీ ఈ సభ నుంచి 5 అంశాలకు సంబంధించి డిక్లరేషన్ ప్రకటించిన నేపథ్యంలో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. నేటి నుంచి డిక్లరేషన్‌కు సంబంధించి గ్యారంటీ కార్డులను ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందజేయనున్నారు. ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయనుంది. విజయభేరి సభకు ఆశించిన రీతిలో జనాన్ని తరలించి విజయవంతానికి పార్టీ నాయకులు కృషి చేశారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు దూకుడు పెంచనున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని భావించిన కాంగ్రెస్ నేతలు అధికారాన్ని చేజిక్కించుకునే దిశగా ప్రణాళికబద్ధంగా అడుగులు వేస్తున్నారు.

# ఆయన వస్తానంటే.. ఈయన వద్దంటున్నారు..!

మొదటి పేజీ తరువాయి

దాదాపు ప్రతిపక్షాలన్నీ బీఆర్‌ఎస్‌ను ఓ రేంజ్‌లో టార్గెట్ చేస్తున్నాయి. మూడోసారి కూడా తామే గెలుస్తామన్న ధీమాలో ఉంది గులాబీ పార్టీ. మరోవైపు నేతలు పార్టీలు మారిపోతున్నారు. అటు నుంచి ఇటు నుంచి అటు అన్నట్లు ఉంది తాజా పరిస్థితి. త్వరలోనే కాంగ్రెస్‌కు చెందిన కొందరు ముఖ్య నేతలు కూడా కారెక్కుతారనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఇటీవలే యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షుడు గులాబీ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే నకిరేకల్ నియోజకవర్గంలోని పరిస్థితి మాత్రం ఆసక్తికరంగా మారింది. బీఆర్‌ఎస్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే హస్తం వైపు చూస్తుంటే జిల్లాకు చెందిన సీనియర్ నేత అడ్డుకుంటున్నారనే టాక్ వినిపిస్తోంది. ఫలితంగా ఆయన చేరికపై సందిగ్ధత నెలకొంది.

### గ్రీన్ సిగ్నల్ వస్తుందా..? లేదా..?...

గత కొంతకాలంగా నకిరేకల్ నియోజకవర్గంలో రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచిన చిరుమర్తి లింగయ్య.... ఆ తర్వాత కారెక్కారు. దీంతో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం... లింగయ్య వర్గాల మధ్య తీవ్రస్థాయిలో విబేధాలు తలెత్తాయి. ఎవరికి వారిగా పార్టీ కార్యక్రమాలు చేసుకుంటు వచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా పలువురు అభ్యర్థులను స్వతంత్రంగా నిలబెట్టి గెలిపించారు. హెూలీ పండగ వేళ... ఇద్దరు నేతలు కూడా బాహాబాహీకి దిగారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ తమదంటే తమది అంటూ డైలాగ్ లు విసురుకున్నారు. కట్ చేస్తే.... వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరపున వీరేశానికి టికెట్ కేటాయించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. దీంతో ఆయన... పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. నిజానికి పొంగులేటితో కలిసి కాంగ్రెస్ లో చేరుతారనే టాక్ వినిపించింది. అయితే వీరేశం చేరికను భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. నల్గొండ పట్టణానికి చెందిన బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య కేసులో వీరేశం పేరు ప్రధానంగా వినిపించిన సంగతి తెలిసిందే. దీనికితోడు పలు కారణాల రీత్యా... వీరేశం ఎంట్రీకి బ్రేక్ లు వేశారన్న గుసగుసలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో... రాష్ట్ర నాయకత్వం కూడా నల్గొండ జిల్లాకు సంబంధించిన చేరికలపై ఆచితూచి అడుగులు వేసే పరిస్థితి నెలకొంది.

### ట్రయాంగిల్ ఫైట్ తప్పదా..?

వచ్చే ఎన్నికల్లో ఇక్కడ బీఆర్‌ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లు ఉండే పరిస్థితి ఉంది. అయితే వీరేశం కాంగ్రెస్ లో చేరి టికెట్ పొందితే.... బీఆర్‌ఎస్ విజయం అంత సులభం కాకపోవచ్చు. కానీ ఆయన చేరకపోతే... స్వతంత్రంగా పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన వీరేశం... 2018 ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రజల్లో యాక్టివ్ గా ఉంటున్నారు. పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆయనకంటూ ఓ ఫాలోయింగ్ ఉంది. వీటికి తోడు వామపక్ష నేపథ్యం ఉండటం కూడా ఆయనకు ఇక్కడ కలిసివచ్చే అవకాశం ఉంది. ఒకవేళ... ఆయన ఇండిపెండెంట్ గా బరిలో నిలిస్తే... నకిరేకల్ నియోజకవర్గంలో త్రిముఖ పోరు తప్పదన్న విశ్లేషణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

# గరిడేపల్లిలో ఘనంగా విశ్వకర్మ జయంతి

**గరిడేపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గరిడేపల్లిలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మట్టపల్లి విశ్వబ్రా హ్మణ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు ఉద్దోజు సూర్యనారాయణచారి మాట్లాడుతు విశ్వంలోని భవిష్యత్తువాణి వినిపించి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వ కర్మగా నిలిచారని తెలిపారు. స్వామి వినిపించిన భవిష్యత్తు వాణి నేటికి ప్రపంచవ్యాప్తంగా కంటికి కనిపిస్తు సా క్ష్యంగా నిలుస్తున్నాయని తెలిపారు. విశ్వానికి సృష్టి కర్తగా నిలిచిన వీరబ్రహ్మేంద్రస్వామి జయంతిని జరుపుకోవటం ఎంతో అదృష్టమన్నారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ, అప్పాచారి, నాగార్జున, వెంకటాచారి, బ్రహ్మాచారి, కనకాచారి, దేవులపలి వెంకటాచారి, అకారపు శ్రీనివాసచారి, సీతయ్య, పెద్దోజు శ్రీనివాసచారి, లోకేంద్రచారి, సత్యనారాయణచారి, యుగంధర్‌తో పాటు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నవరాత్రి ఉత్సవాలకు గణనాధులు సిద్ధం

మొదటి పేజీ తరువాయి



ప్రతి సంవత్సరం పెరుగుతున్న ముడి సరుకుల ధరలకు అనుగుణంగా విగ్రహాల ధరలు రావడం లేదని అమ్మకందారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాల తయారీకి ఉపయోగించే కొబ్బరిపీచు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, పౌడర్, రంగులు తదితర ముడి సరుకులుగతంలో కన్నా 30శాతం ధరలు పెరిగాయని, దీనికితోడు విగ్రహాలను తయారు చేయడానికి రాజస్థాన్, మహారాష్ట్ర నుండి కూలీలనుతెప్పించుకోవడంతో కూలీ రేట్లు పెరగడం, ముడి సరుకు రవాణా ఛార్జీలు, కూలీధరలు పెరగడంతో ఊహించినంత లాభాలు రావడం లేదని స్థానిక తయారీదారు పాల్వాయి ప్రభాకర్ తెలిపారు. తయారీకి పెరిగిన ధరలకు అనుగుణంగా విగ్రహాల ధరలను పెంచి అమ్మలేకపోతున్నామని వినియోగదారులు పాత ధరలకే కావాలని అడుతున్నారనితెలిపారు. గతంలో జిల్లాడివిజన్ కేంద్రాలలో మాత్రమే విగ్రహాలు తయారు చేసి అమ్మేవారని గత నాలుగైదు సంవత్సరాల నుండిమండలకేంద్రాలలో కూడా తయారు చేసి విక్రయిస్తుండటంతో భక్తులకు విగ్రహాలు అందుబాటులోకి వచ్చాయి. అంతేగాకుండా ఇతర ప్రాంతాలలో తయారు చేసిన విగ్రహాలను సైతం విక్రయదారులుకొనుగోలు చేసి భక్తులకు అందుబాటులో ఉండే విధంగా అమ్ముతున్నారు. నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్‌రాజకీయ పార్టీల నాయకులతో నవరాత్రి ఉత్సవాలనిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు. ఊపందుకున్న విగ్రహాల అమ్మకాలు..అమావాస్య వెళ్లిపోవడం వినాయక చవితి సమీపిస్తుండటంతో వినాయక విగ్రహాల అమ్మకాలు ఊపందుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు త్వరగా ఉంటాయ ని ఊహించి ఆయా పార్టీల అభ్యర్థులు గ్రామాలలో విగ్రహాలు విరాళంగా అందజేస్తారని ప్రజలు వేచిచూసారు. విగ్రహాల విరాళంగా ఇవ్వడానికి రాజకీయ పార్టీల అభ్యర్థులు ముందుకు రాకపోవడంతో చవితి ఉత్సవాల నిర్వాహకులే కొనుగోలుకు ముందుకు రావడంతో విగ్రహాలు అమ్మకాలు ఊపందుకున్నాయి. పండుగకు సమీపించడంతో ఆయా వీధులలో, గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు విగ్రహాల కొనుగోళ్లలో నిమగ్నమయా ్యరు. నవరాత్రులు నిర్వహించే నిర్వాహకులు మంటపాలు ఏర్పాట్లు చేస్తుండటంతో ఆయా వీధులన్నీ కోలాహలంగా కనిపించాయి.

# భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**గరిడేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించిన కాం గ్రెస్‌పార్టీ విజయభేరి సభకు గరిడేపల్లి మండలం నుంచి ఆదివారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మండలంలోని గరిడేపల్లి, రాయినిగూడెం, కీతవారిగూడెం, కల్మల్‌చెర్వు, గడ్డిపల్లి తదితర గ్రామాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలను తరలించా రు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, షేక్ చాంద్‌మియా, మండల వర్కింగ్ ప్రెసెడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి మాట్లాడు తు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే సమయం వచ్చిందని, వచ్చే ఎన్నికల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపా రు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాయినిగూడెం ఎంపిటిసి బాల్దూరి సందీప్, గుండు రా మాంజి, కీత సోమయ్య,బచ్చలకూరి కృష్ణ, అంజయ్య, నర్సయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనాన్ని సందర్శించిన బౌద్ధులు

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని ఆదివారం మహారాష్ట్రకు చెందిన చందారాపూర్ జిల్లా బౌద్ధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మౌద్ధస్థూపం వివిధ దేశాలకు చెందిన నమూనాలు, జాతకవనం, బుద్ధనిపాదాలు ధాన్య మందిరంను తిలకించారు.

## తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోంది

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా నకిరేకల్ క్యాంప్ కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలకు తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ జాతి 1948 సెప్టెంబర్ 17న స్వతంత్రం పొందిందన్నారు.చిన్నరాష్ట్రమైన, కొత్త రాష్ట్రమైన తెలంగాణ దేశంలోనే అభివృద్ధిలో ముందుందని అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రజలు జాతీయ సమైక్యతకు చిహ్నాం అని అన్నారు.

## జాతీయ సమైక్యత వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

*నకిరేకల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమర వీరులకు జోహార్లు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దూర దృష్టితో తెలంగాణ నలుమూల అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అండాలు, ఎంపిఓ నాగలక్ష్మి, ఏపిఓ రమణయ్య, తాటికల్ ఎంపిటిసి గాదగోని శ్రీలతకొండయ్య, నోముల యంపిటిసి సామ మల్లమ్మ, గోరెంకలపల్లి యంపిటిసి దాసరి విరార్జున్, ఓగోడ్ ఎంపిటిసి లోడే సాగర్, మంగలపల్లి ఉపసర్పంచ్ చింతల శ్రీనుయాదవ్, పాలెం ఉపసర్పంచ్ పక్కీరు మల్లారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ గునగంటి సురేష్‌గౌడ్, వార్డు సభ్యులు చింత శివ మరియు యంపిపి అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### .... మున్సిపల్ చైర్మన్ చంద్రకళ వెంకన్న

*చండూరు,17సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చండూరు మన్సిపాలిటీని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని,అందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న కోరారు. స్వచ్ఛ భారత్ దివస్ మీతో మేము సైతం ఇండియన్ స్వచ్ఛత లీగ్ ,సఫాయి మిత్ర, సురక్ష షివిర్ ఈ నెల 15 నుండి అక్టోబర్ 2వరకు జరుగనున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చండూరు పట్టణాన్ని స్వచ్ఛతవైపు నడించాలనే ఉద్దేశంతో మురికి కాలువలు,ఓపెన్ ప్లాట్స్, పబ్లిక్ ఏరియాలలో చెత్త సేకరణలో భాగంగా నేనుసైతం మీతో ఉంటానని,మీరు కూడా నాతో ఉండి చండూరు పట్టణాన్ని స్వచ్ఛ చండూరు పట్టణంగా తీర్చిద్దాలని అన్నారు.ఈ సందర్భంగా ఇందిరాగాంధి విగ్రహం నుండి ఎస్‌బిఐ బ్యాంకు వరకు చెత్త సేకరణ, స్వచ్ఛత ప్లెడ్జ్,స్వచ్ఛత రన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్, కౌన్సిలర్ కోడి వెంకన్న, మంచుకొండ కీర్తి సంజయ్, కొన్రెడ్డి




యాదయ్య, తోకల వెంకన్న,గుంటి వెంకటేశం,కోఆప్షన్ సభ్యులు ఎండి ముజిహిద్, సయ్యద్ ఖైరుబేగం వాహిద్, మున్సిపల్ మేనేజర్ పి.ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ ఆర్.అరుణకుమారి, వార్డు ఆఫీసర్‌లు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్‌రెడ్డి, మున్సిపల్ ,మెఫ్మా సిబ్బంది పట్టణ యువత,పుర ప్రముఖులు,ప్రజలు పాల్గొన్నారు.

## కాకతీయ నంది సేవా పురస్కారాన్ని అందుకున్న సామాజిక కార్యకర్త కంబాల శివలీల

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :*

నల్లగొండ జిల్లా కనగల్లు మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఆర్ఎంపి వైద్యురాలు కంబాల శివలీల కాకతీయ నంది సేవా పురస్కారాన్ని అందుకున్నారు. కొందమీది రాజన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కన్నతల్లి ఫౌండేషన్ వారు ఆదివారం వరంగల్లు పట్టణంలోని లష్మీ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నన్నపనేని నరేందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మునిగల సురేంద్రరావు, కార్పొరేటర్‌మరుపల్లి రవి, కోరే రాజకుమార్, చకిలం స్వప్న శ్రీనివాస్, బత్తిని వసుంధర చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న సామాజిక కార్యకర్త కంబాల శివలీల ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను



చేసిన సామాజిక సేవలను గుర్తించి కాకతీయ నంది సేవా పురస్కారాన్ని అందజేసిన కన్నతల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డును అందుకోవడం పట్ల కంబాల శివలీల సంతోసాన్ని వ్యక్తం చేశారు.

## విజయభేరి సభకు భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు

*నకిరేకల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*



సోనియాగాంధీ పాల్గొనే విజయభేరి భారీ బహిరంగ సభకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఊపి భారీ జనసందోహంతో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ఆధ్వర్యంలో బయలు దేరారు. టిపిసిసి డెలికెట్ నకిరేకల్ నియోజకవర్గం నకిరేకంటి ఏసుపాదం, మహిళా కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూకల రఘునందన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక యాదగిరిరెడ్డి, సందినేని వెంకటేశ్వర్‌రావు, రంగారెడ్డి ఎంపిటిసి రవీందర్‌రెడ్డి, గునకంటి రాజుగౌడ్, గుండా జలేందర్‌రెడ్డి, నకిరేకంటి శ్రీనివాస్, అబ్దుల్ మజీద్, పులిగిల్ల శంకర్, చింత పున్నమయ్య, సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దేవిక, నకిరేకల్ టౌన్ ఉపాధ్యక్షురాలు దీకొండ ధనమ్మ మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీయస్ దీక్షలు

*చిలుకూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త ;*



మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మెరకు ఎస్సీ వర్గీకరణపై చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీయస్ చేపట్టిన దీక్షలు ఆదివారం కొనసాగాయి. ఈ సందర్భంగా ఎంమ్మార్పీయస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజు,ఎం,ఎస్,పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ మాట్లాడుతూనేటి నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలన్నారు. ఎస్సివర్గీకరణ ద్వారానే మాదిగలకు, ఉపకులాలకు న్యాయం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ మండల ఇన్‌చార్జ్ సిద్దెల శ్రీను, మల్లెపంగు నాగరాజు, కందుకూరి కార్తిక్, గజ్జి బిక్షం, రాంబాబు, కందుకూరి శ్రీను, అమరారపు ఉపేందర్ పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డు అందుకున్న సర్పంచ్




**చిలుకూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త ;** మండలంలోని కొండాపూరం గ్రామపంచాయితీ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 నకు సంబందించి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గౌరవ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీష్‌రెడ్డి చేతులమీదుగా ఆదివారం కొండాపూరం సర్పంచ్ వేనేపల్లి సుగున్నమ్మ, పంచాయితీ కార్యదర్శి కార్తీక్‌రెడ్డిలు ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డును స్వీకరించారు. అవార్డును పొందే విదంగా గ్రామపంచాయితీని తీర్చిదిద్దిన సర్పంచ్‌ను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు.మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, ప్రధాన కూడళ్ళలో జెండాను ఆవిష్కరించి తెలంగాణ సాధనకు అసువులు బాసిన అమర వీరులకు జోహార్లు పలికారు.మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# వినాయకచవితి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలో నేడు వినాయకచవితి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. తొమ్మిది రోజుల పాటు నవరాత్రులు నిర్వహించనున్నారు. గ్రామాల ప్రధాన కూడళ్లలో వినాయక మండపాలను నిర్మించి విగ్రహాలను పెట్టారు. నేడు పూజా కార్యక్రమాలు చేపట్టి వేడుకలు ప్రారంభించనున్నారు. ఈ సారి వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుశాఖ నిబంధనలు విధించింది. విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పోలీసు అధికారులు ఆదేశించారు. అంతే కాకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొని అనుమతి పొందాల్సి వుంటుంది. దీంతో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని రకాల అనుమతులు తీసుకొని విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. వినాయకుడి పుట్టిన రోజును వినాయకచవితిగా భాద్రపదమాసంలో ఈ పండుగను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఏ పనులు చేపట్టినా విఘ్నాలు కల్గకుండా నిర్విఘ్నంగా పూర్తి అయ్యేందుకు గాను ముందుగా విఘ్నేశ్వర పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఏ శుభ కార్యక్రమాలు ప్రారంభించినప్పటికీ విఘ్నేశ్వరుని పూజతోనే ఆరంభమవుతాయి. ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న వినాయకచవితి వేడుకలను తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. వినాయక మండపాల వద్ద పూజల్లో భాగంగా పలువురు దంపతులు పీటలపై కూర్చుంటారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చేపడుతారు. ఈ క్రమంలోనే వేడుకల నిర్వహణకు, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసుశాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది.

# మోడీ జగన్ రాజకీయ కుట్రలో భాగమే చంద్రబాబు అరెస్ట్

**మునగాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**

దేశ ప్రధాని మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రాజకీయ కుట్రలో భాగంగానే ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని సీపీఐ జిల్లా నాయకులు సీహెచ్ సీతారాం, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి వినోద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మండల శాఖ నిర్వహించిన నిరాహార దీక్ష శిబిరాన్ని వారు సందర్శించి, చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ దీక్షలకు మద్దుతు తెలియజేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తనకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న వివిధ ప్రాంతాయ పార్టీ నేతలపై కావాలనే రాజకీయ కక్ష సాధింపుతో లేనిపని కేసులు బనాయించి అర్ధరాత్రి వేల అక్రమంగా అరెస్టు చేస్తూ జైలుకు పంపిస్తున్నారని, తమ మాట వినని నేతలపైన సీ.బీ.ఐ ఈడి లాంటి స్వతంత్ర దర్యాప్తు



సంస్థలని ఉసిగొలుపుతూ భయబ్రాంతులకు గురి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రకరకాల కేసులు పెట్టి జైల్లో వేసి తీవ్ర ప్రతీకార రాజకీయ కక్ష సాదింపు పాల్పడుతున్నారని, ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని వారు ఈ సందర్భంగా తెలిపారు. దేశవ్యాప్తంగా తమ మాట వినని ఉద్యమ నాయకులపైన దేశద్రోహం రాజ ద్రోహం కేసులు పెడుతూ తమ స్వార్థం కోసం సీబీఐ ఈడి ఇతర స్వతంత్ర దర్యాప్తు సంస్థల్ని తమ ఆదీనంలోకి బరుచుకుని వారి ద్వారా ప్రాంతాయ పార్టీల, ప్రతిపక్ష పార్టీల, ఉద్యమకారులని అనుగదొక్కేందుకు ప్రయత్నం చేస్తుందని, ఇలాంటి నిర్భందాలు ప్రజా స్వామ్య వ్యతిరేక చర్యలు దేశంలో ఎప్పుడూ కూడా విజయవంతం కాలేదని మోడీ ప్రభుత్వం తెలుసుకునే రోజులు తొందరలోనే ఉన్నాయని వారన్నారు. చంద్రబాబు అరెస్టు వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ చేసే పోరాట కార్యవచణకు సీపీఐ, సీపీఎం పార్టీలు ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల రాజేస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తాళ్లూరి త్రినాథ్, ఏఐఎస్ఎఫ్ మండల అద్యక్షులు కాసర్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైఖ్యత దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:**



హాలియా మున్సిపాలిటీలో తెలంగాణ జాతీయ సమైఖ్యత దినోత్సవాన్ని అదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హాలియా మున్సిపాలిటీ కార్యాలయం ముందు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్, హాలియా ప్రధాన సెంటర్‌లో బీజేపీ రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితా



రెడ్డిలు జాతీయ జెండాలను అవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, డొనిమిక్, రావుల లింగయ్య, అబ్దుల్ రషీద్, చెరుపల్లి ముత్యాలు, దోరేపల్లి వెంకన్న, బషీర్, సురభి రాంబాబు, హరికృష్ణ, గడ్డం రమణయ్య, బాబుద్దీన్, అన్వరుద్దీన్, షకీల్, మొగులయ్య, రాములు, శ్రీను, జానకిరాములు, నగేష్, శివ, వెంకటేశ్వర్లు, రవిచౌదరి, సైదులు, యాదగిరి, సతీష్, పునీత్‌నగేష్, గోవింద్, రాకేష్, అరవింద్, అనిల్, ఇజాజ్‌కుమార్, ధనలక్ష్మి, సుమలత, మహేశ్వరీ, ఎల్లమ్మ, సుజాత, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ రాచరిక పాలన నుంచి తెలంగాణ సమాజం, ప్రజాస్వామ్యం పరిపాలన దశకు పరివర్తన చెందిన రోజు అని గుర్తు చేశారు. నేడు సిఎం కెసిఆర్ సారథ్యంలో ప్రజారంజక పాలన సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా మారిందని అన్నారు. అనంతరం పంచాయితీ సిబ్బందితో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, సిఐ రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐ వీరబాబు, ఎంపిడిఓ బాలరాజరెడ్డి, తహశీల్దార్, దివ్యారెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ గంధం సురేష్, హెచ్ఎం మంథ సత్యనారాయణ, కొర్ర లోక్యానాయక్, బొడిగె శంకర్‌గౌడ్, కొప్పెర చంద్రమౌళి, దాచేపల్లి నరేందర్, ఈవో వీరబాబు, పంచాయితీ సిబ్బంది, యజ్ఞ నారాయణ, కోట్ల సతీష్, పొట్ట లక్ష్మణ్ పాల్గొన్నారు.



## ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైన శ్రీరంగాపురం

**నడిగూడెం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని శ్రీరంగాపురం గ్రామపంచాయతీ స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ అవార్డుకు ఎంపికైంది. జాతీయ సమైక్యత దినోత్సవంలో భాగంగా ఆదివారం సూర్యాపేటలో జరిగిన కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేందర్ చేతుల మీదుగా సర్పంచి ఎల్.నాగేశ్వర్‌రావు స్వీకరించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల దృష్ట్యా అవార్డు దక్కిందని సర్పంచ్ అన్నారు. గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎర్రయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన నాయకుడు చంద్రబాబు

**మునగాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్రప్రదేష్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో బీసీలకు రాజకీయంగా, ప్రభుత్వ పరంగా ఎన్నో రకాల అవకాశాలు ఇచ్చి బీసీల రాజకీయ ఎదుగుదలకు ఎంతగానో కృసి చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్ష నేత చంద్రాబాబు నాయుడు అక్రమ అరెస్టుని తాము తీవ్రంగా ఖండ స్తున్నామని బీసీ సంఘం మండల అద్యక్షులు చింతకాయల నాగరాజు అన్నారు. రాజకీయాలలో కక్ష సాధింపు చర్యలకు తావు లేదని ప్రజా స్వామ్య దేశంలో ప్రజలు అన్ని గమనిస్తున్నారని తప్పకుండా చంద్రబాబు అక్రమ కేసులు, అరెస్టులపై పాలక ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతారని వారన్నారు.

## తెలంగాణ విమోచన పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి: బీజేపీ

**చిట్యాలరూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో పాటు విమోచన పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని, పోరాట యోధులు తనవు చాలించిన ప్రదేశాలను స్మృతి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నరసింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లో బీజేపీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అద్యక్షులు రాచకొండ నరేస్, నర్సింగ్ వెంకటేశం, గరిషే లింగస్వామి, బల్గూరి వెంకటేశ్, నాయకులు గరిషే శ్రీనివాస్, మైల పరమేస్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలు

చింతపల్లి,17సెప్టెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించి,తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు హాజరై మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తరువాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి తెలంగాణ సాధించుకున్న తరువాత ఎందుకు మాట తప్పారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని భారతీయ జనతాపార్టీ అధికారికంగా నిర్వహిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్,బూతు అధ్యక్షులు వెంకటరమణ, రాపర్తి సతీష్, చెన్నకేశవ, శ్రీశైలం, మహేష్, శివ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నకిరేకల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :



నకిరేకల్‌లోని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

**బిజెపి అధ్వర్యంలో :**

నకిరేకల్‌లో బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్, మైల శ్రీనివాస్, చౌవుగోని నాగయ్య, వనం వేణు, శ్యామ్‌రెడ్డి, రవిశంర్, జాని, యాదగిరి, ఉపేంద్రచారి, నాగయ్య, సత్యం, కన్నయ్య, సంతోష్ తదితరులు ఉన్నారు.

## నకిరేకల్‌లో సైకిల్ రైడ్, రైడ్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం



**నకిరేకల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** పర్యావరణ రహిత జీవన విధానం అందరు అలవాటు చేసుకోవాలని, వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని నకిరేకల్‌లో సైకిల్ రైడ్, రైడ్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రజలలో పర్యావరణ స్పృహ కల్పిస్తూ ప్రచారం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు అవగాహన పోస్టర్లు, ప్లకార్డులు, కరపత్రాలు, బ్యానర్లతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ మెయిన్ సెంటర్ నుండి పెద్ద చెరువు ట్యాంక్‌బండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బాలాజి, పర్యావరణ పరిరక్షణ వేధిక,విజ్ఞాన వేధిక, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యూత్ వర్సెస్ గార్బేజ్

### చెత్త రహిత పట్టణం మనందరి బాధ్యత.

సూర్యాపేట,సెప్టెంబర్17ప్రభాతవార్త;

ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 మరియు స్వచత హై సేవా కార్యక్రమంలో భాగంగా పి జి ఫ్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు సద్దుల చెరువు,సాయిబాబా గుడి ప్రాంతంలో క్లీనింగ్ క్యాంపెయిన్ నిర్వహించి సద్దుల చెరువు కట్టని శుభ్ర పర్చడం జరిగింది.ఈ సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ ,మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి లు మాట్లాడుతూ యువత ముందు ఉంటేనే చెత్త రహిత సమాజాన్ని సాధించడం సాధ్యము అవుతున్నది అట్టి సమాజ నిర్మాణమునకు పర్యావరణ సమాజానికి యువత ముందుఉండి చైతన్య పర్చాలి అన్నారు.ఈ పారిశుద్ధ్య కార్యక్రమంలో స్వచ్ఛత బ్రాండ్ అంబాసిడర్ పెద్దిరెడ్డి గణేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ బూర సతీష్ జవాన్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నియామకపత్రం అందజేత

ఆత్మకూర్‌ఎస్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

బారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆత్మకూర్‌ఎస్ మండల అద్యక్షునిగా మండలంలోని కందగట్ల గ్రామానికి చెందిన గోగుల చంద్రశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అద్యక్షులు గిద్దె రాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూర్‌ఎస్ మండల అద్యక్షునిగా ఎన్నికైన గోగుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆత్మకూర్‌ఎస్ మండల అద్యక్షునిగా నియమించిన బారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బీవీహెచ్‌పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గిద్దె రాజేష్ జిల్లా అద్యక్షులు కుర్ర గోపి యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో ఆదివారం స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. తెలంగాణ చౌక్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీలో మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, కమీషనర్ అన్వేష్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పట్టణ పరిశుభ్రత కోసం పాటు పడాలని అన్నారు. స్వచ్ఛమైన వేములవాడ తయారు చేసుకునేందుకు ర్యాలీ చేపట్టామని అన్నారు. ప్రతీ ఒక్కరూ తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ ట్రాక్టర్లకు అందించాలని అన్నారు. ప్రజలు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది కృషి వల్లే 2022లో వేములవాడ మున్సిపల్‌కు స్వచ్ఛత అవార్డు వచ్చిందని అన్నారు. ఈ సంవత్సరం కూడా స్వచ్ఛత అవార్డు వచ్చేందుకు కృషి చేయాలనని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అన్వేష్ కుమార్, మెనేజర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని పాత ఆంధ్ర బ్యాంక్ ముందు బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప రామక్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి ఎంఐఎం తొత్తుగా మారి అమరుల త్యాగాలను మరిచిందని అన్నారు. 30 సంవత్సరాలుగా బిజెపి తెలంగాణ విమోచన దిననోత్సవ వేడుకలను జరుపుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, పిన్నింటి హనుమన్లు తదితరులున్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:




చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్మారక స్తూపానికి తెలంగాణ మలిదళ ఉద్యమకారులు కాటం వెంకటేశం, నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. నాడు నిజాం, రజాకార్ల నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి కల్పించేందుకు జరిగిన సాయుధ పోరాటంలో ఈ ప్రాంతానికి చెందిన ఎంతోమంది అమరులయ్యారని వానికి స్మరిస్తూ, నాటి పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అద్దెల లింగారెడ్డి, బొడిగె అంజయ్యగౌడ్, గోలి గణేష్, రాపోలు పరమేస్, గోలి మహేస్, గోపగోని లింగస్వామి, ఆవుల సుందర్, నమ్ముల కృష్ణ, కోసనం అశోక్, గుంటోజు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

నకిరేకల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :



జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పిటిసి మాద దనలక్ష్మి నగేష్, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

**ఎంపిడివో కార్యాలయంలో:**



నకిరేకల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అండాలు, ఎంపివో నాగలక్ష్మి, ఏపివో రమణయ్య, ఎంపిటిసిలు గాదగోని శ్రీలత కొండయ్య, సామ మల్లమ్మ, దాసరి వీరార్జున్‌రెడ్డి, లోడె సాగర్, ఉప సర్పంచ్ పక్కీరు మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## మట్టివినాయకులతోనే పర్యావరణ పరిరక్షణ

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మట్టివినాయకులతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమనే సదుద్దేశ్యంతో వైఆర్‌పి (యెలిశాల రవి ప్రసాద్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామస్థులకు మట్టి వినాయకుల పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు , గ్రామస్థులు, ఆర్యవైశ్య నాయకులు డా॥పాల్వాయి భాస్కర్ రావు, ఇడుకుళ్ళ భిక్షమయ్య, సంపత్, పబ్బతి ప్రసాద్, పసునూరి వెంకన్న, బండారు రమేశ్, నల్లగొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,17సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పాలన సాగిస్తోందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలం గగిళ్లపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీనుండి 50మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమం దేశమంతటా అందించాలనే సంకల్పంతో సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ నిరంతరంఅండగా ఉంటుందన్నారు. సర్కారు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిద పార్టీల నాయకులు ,కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు.తెలంగాణను అభివృధ్ధిలో నడిపించడంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు విఫలం అయ్యా యన్నారు.



రైతుబంధు, రైతుభీమా పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య,స్థానిక సర్పంచ్ గంగిడి కొండల్‌రెడ్డి,రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్‌కృష్ణ, గోసుల అనంతగిరి, బుయ్యా మహేష్, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

*కట్టంగూర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



మండలకేంద్రంతోపాటు మండల పరిది లోని వివిధ గ్రామపంచాయతీలలో తెలంగాణ జాతీయ సమైక్యత వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ కార్యాలయాలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఎంపిడివో కార్యాలయంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య జెండావిష్కరణ చేశారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దొంకెన స్వప్న, పోలీస్‌స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్ డి.రాజు, పిఎసిఎస్ కార్యా లయంలో చైర్మన్ నూక సైదులు,ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ శ్వేత,గ్రామపంచాయతీలో సర్పంచి చెనగోని సతీష్, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఎఓ ఎస్.శ్రీనివాస్, ఉన్నతపాఠశాలలో ప్రధానో పాధ్యాయురాలు జ్యోతి, కెజిబివిలో ప్రత్యేకాధి కారిణి ఎం.నీలాంబరి, ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం కె.అమృతయ్యలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటిసి తరాల బలరామ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరి ్సంహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, నాయబ్ తహశీల్దార్ జె.సుకన్య, గిర్దావర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, సత్యనారాయణ,ఎపిఓ కడియం రాంమోహన్, ఎపిఎం చొగోని వినోద, టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పోలీస్ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనగా,ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు జెండాలను ఆవిష్కరించారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని అంగన్వాడీలపై కక్ష సాధింపు పాల్పడటం మానుకోవాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లిలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడీల ఏడవరోజు సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ ఏడు రోజులుగా రాష్ట్రంలో అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా చర్చలు జరపకుండా సమస్య పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొడుతూ విధుల్లో చేరాలని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ముఖ్యమంత్రి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్ఛిన్నం చేయాలనుకోవడం తగదని అన్నారు.




భద్రతలేని బతుకులు, చాలీచాలని వేతనాలతో ఇంకా ఎన్ని ఏళ్లు పని చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం చర్చలు జరిపి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ, జ్యోతి, రజిత, విజయలక్ష్మి, అంజలి, అనురాధ, మమత, తేజవతి, బేబీ, కవిత, జయంతి, విజయ, సుజాత, అలివేలు, వెంకటమ్మ, నీలబాయి, అనిత, పద్మ, సుజాత, భాగ్య, ధనమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టయ్య మృతి బాధాకరం

### ...కంకణాల వెంకట్‌రెడ్డి

*చింతపల్లి,17సెప్టెంబర్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన మాల్ ప్రముఖ వ్యాపారవేత్త ఇడుకుల్ల ఎట్టయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.ఆదివారం మాల్‌లో ఆయన అంత్యక్రియల్లో పాల్గొని ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ముద్దం జోగయ్య,మొగుతాల శంకర్ ,తదితరులు ఉన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

*కట్టంగూర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని శ్రీసాయిమణికంఠ దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆలయ పూజారి కొటారు సత్యనారాయణశర్మ, ఆలయ కమిటీ సభ్యులు గుడిపాటి శివప్రసాద్, కలిమెర మాజీ ఎంపిటి తోటకూరి యాదయ్య, కాంట్రాక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.






## మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



స్వచ్ఛత హాయ్ సేవ, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆదివారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ కార య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం ముని ్సపల్ కార్యాలయంనుండి క్లాక్‌టవర్ కూడలి వరకు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. తర్వాత ఛాయా సోమేశ్వరఆలయంలో క్లీనెస్ డ్రైవ్, వాటర్ బాడీ క్లీనెస్ డ్రైవ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీం కెప్టెన్ ముసాబ్ అహ్మద్, టీం బ్రాండ్ అంబాసిడర్ సురేష్‌గుప్త, పాఠశాల విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సేవకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయభేరి సభకు కదిలిన కాంగ్రెస్ శ్రేణులు

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఈరోజు జరుగు కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు ఆదివారం నల్లగొండ నుంచి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో వెళ్లారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్లగొండ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి మొత్తం 200 వాహనాలలో బహిరంగ సభకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎన్‌జి కాలేజీ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జడ్‌పిటిసి వంగూరు లక్ష్మయ్య, పలువురు కౌన్సిలర్లు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లింగమయ్యస్వామి బోనాలు

*డిండి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



డిండి మండలకేంద్రంలోని దయానంద లింగమయ్య స్వామి బోనాల పండుగను ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. యాదవులు తమ ఆరాధ్యదైవంగా భావించే దయానంద లింగమయ్య స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మహిళలు బోనాలలో నైవేద్యం చేసి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా బోనాలు బొడ్రాయి దగ్గరి నుంచి ఆలయం వరకు డప్పు,చప్పుళ్లతో ఊరేగింపుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు భయ్యా మల్లయ్య, మేడమోని నిరంజన్, వావిళ్ల సాలయ్య, గిరమోని శ్రీను, నల్లగంతుల రవి, ఎంపిటిసి బూషిపాక వెంకటయ్య, పెద్దఎత్తున మహిళలు పాల్గొని తమ మొక్కులను తీర్చుకొని బోనాలను సమర్పించారు.

# తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఘనత : సిపిఎం

*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఘనత అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిట్యాల మండలంలోని వనిపాకాల, వట్టిమర్తి, ఉరుమడ్ల, చిన్నకాపర్తి, పిట్టంపల్లి, వెలిమినేడు గ్రామాల మీదుగా గుండ్రాంపల్లి వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. గుండ్రాంపల్లిలో అమరవీరుల స్మారక స్థూపానికి, వెలిమినేడులో కామ్రేడ్ పైళ్ల మల్లారెడ్డి స్మారక స్థూపం వద్ద, ఉరుమడ్లలో కామ్రేడ్ గుత్తా సీతారాంరెడ్డి, చిన్నకాపర్తిలో ఆగ్రామనికి చెందిన సాయుధ పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం పార్టీ



పతకాలను ఆవిష్కరించి మాట్లాడారు. బాంచన్ దొర నీ కాళ్ళు మెక్కుతా..' అనే తెలంగాణ ప్రజలతో నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగ బంధూకులు పట్టించిన చరిత్ర రైతాంగ సాయుధ పోరాట వీరుల కమ్యూనిస్టులదేనన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తికి దొరలు భూస్వాముల, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటాన్ని బీజేపీ మతం రంగులు పులిమి వక్రీకరించడం సిగ్గుచేటన్నారు. నాటి సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత పోరాడాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, అరూరి శ్రీను,కత్తుల లింగస్వామి, నారబోయిన శ్రీనివాసులు, ఐత రాజు నర్సింహా, రుద్రారపు పెద్దులు, మెట్టు నర్సింహా, బొబ్బల సుధాకర్‌రెడ్డి, మహ్మద్ జహంగీర్, కుమారస్వామి, సుగుణమ్మ, లక్ష్మి నారాయణ, నరసింహ, లింగస్వామి, మహేష్, రాములు, విష్ణుమూర్తి, పాపయ్య, శ్రీను, కత్తుల యాదయ్య పాల్గొన్నారు.




# ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



సృష్టిలో ఉన్న సకల కళలకు ఆరాధ్య దైవం శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవానుడని, విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు కొండోజు కృష్ణమాచారి అన్నారు.ఆదివారం మడంల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించే మద్విరాట్ అనంతరం వారు మాట్లాడుతూ సృష్టిలోని అన్ని రంగాల వాళ్ళు ఆరాధించ వలసిన దైవం విశ్వకర్మ భగవానుడని అన్నారు.కార్యక్రమంలో దేవాలయ ప్రతిష్టాత్మాచార్యులు భేతోజు సత్యనారాయణ సిద్ధాంతి, వ్యవస్థాపకులు పెందోట సోము, చైర్మన్ చొల్లేటి బ్రహ్మాచారి,రమేశ్, ప్ర.కార్యదర్శి చొల్లేటి శ్రీనివాస్, గడగోజు సత్యనారాయణ, ఆలయ అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు, ధర్మకర్తలు వినోద్, పెందోట భిక్షమాచారి, రామోజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ జాతీయ సమైక్యత ఉత్సవాలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మాజీ హోంశాఖ మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయపతాకాన్ని ఎగురవేసి జెండాకు గౌరవ వందనం చేసి జాతీయగీతాన్ని ఆలపించారు.మండలంలోని గుండ్రాంపల్లిలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి రత్నం పుష్పమ్మనర్సింహా, చిన్నకాపర్తి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి బోయపల్లి వాణిశ్రీనివాస్‌గౌడ్ జెండా ఎగురవేసి మాట్లాడారు. నిరంకుశ పాలనకు, రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో ఎంపిటిసి దుబ్బ పద్మ కుమారస్వామి,పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, మండలకోఆప్షన్ సభ్యుడు



షేక్ మోసీన్,వార్డు సభ్యులు బొడిగె బాలరాజు, గోపగోని నర్సింహా, మాలిగె వాణిలింగస్వామి,బుస్సు లింగస్వామి,నాయకులు మార గోని శివశంకర్, నమ్ముల విజయ్ కుమార్, కొయగూర నర్సింహా, దోర్నాల రామచంద్రం, చెరుకు స్వామి, అన్నెబోయిన వెంకటేశం, గరిషె చిట్టిబాబు, బొడిగె సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కదిలి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



హైద్రాబాదులో మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో టిపిసిసి ప్రతిష్ఠాత్మకంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధి, అధ్యక్షుడు మరియు ఇతర జాతీయ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయభేరి సభకు భువనగిరి పార్లమెంటు సభ్యులు స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య నాయకత్వంలో మండలంలోని అన్ని గ్రామాల పరిధి నుండి 60 డిసిఎంలు, కార్లలో 10000 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కదిలి వెళ్ళారు.మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.నార్కట్‌పల్లి పట్టణం నుండి 4000 మంది తరలి వెళ్ళారని ఆయన తెలిపారు.

# చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపికి గుణపాఠం చెప్పాలి: ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

*కేతేపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కేతేపల్లి మండలంలోని కాసన్కోడు బొప్పరం గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన పసునూరు వెంకట్‌రెడ్డి స్థూపం వద్ద అతనితోపాటు సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించినటువంటి అమర వీరులకు నివాళులు అర్పిచండం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి సభ జరపటం జరిగింది. సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తెలంగాణ సాయుధ పోరాటల్లో చురుకుగా పాల్గొన్నటువంటి వ్యక్తి పసునూరు వెంకట్‌రెడ్డి అతని సహచరుడైనటువంటి ముసుగు వెంకట్‌రెడ్డి ఇద్దరినీ కలిపి అన్నారం గ్రామంలోని సెంటర్‌లో



చెట్టుకు కట్టేసి రజాకార్ పోలీసులు తుపాకులతో కాల్చి చంపారు వీరితో పాటుగా ఈ ప్రాంతంలో అనేక మంది భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం హిందువులు, ముస్లింలు మతాలకతీతంగా కులాల కతీతంగా సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైనారు. సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చినవెంకులు, రాచకొండ వెంకన్న పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్ధు పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో మండల కమిటి సభ్యులు కోట లింగయ్య, శ్రీను, చెరుకు సత్తయ్య,గుండగాని భాగ్యమ్మ, గోలి ఎల్లయ్య, వీరబోయిన సొడయ్య, అల్లి ప్రభాకర్, కర్ర బాలయ్య, చౌగోని నాగయ్య, అవ్వారి కిరణ్‌కుమార్, సుధీర్ నాయకులు వెంకన్న,పాల్గొన్నారు.

# 60 ఏళ్ళ అనుభంధాల కలయిక

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



1961-62 సంవత్సరంలో మల్టీపర్పస్ ఉన్నత పాఠశాల నందు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు దాదాపు 60 ఉళ్ళలో రెండవ సారి తమ మిత్రులను కలుసుకుని తమ తమ సాధక బాధకాలను పంచుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని డోకూరి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో డోకేరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 15 మంది మిత్రులు కలుసుకుని సమావేశం నిర్వహించుకున్నారు.తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 2005వ సంవత్సరంలో సెప్టెంబర్ 25న తమ విద్యాభ్యాసం పూర్తయ్యాక మోదటి సారి కలుసుకున్నారు.మళ్లీ అందరితో కలవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని వారు అన్నారు.

# నకిరేకల్‌లో గెలిచేది బిజెపినే - శంకర్

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, నకిరేకల్‌లో గెలిచేది బిజెపి ప్రభుత్వమేనని, నార్కట్‌పల్లి మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు కోరివి శంకర్ అన్నారు.ఆదావారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవం చేయడానికి మజ్లీస్ పార్టీని చూసి భయపడుతున్నారని, రాబోయేది బిజెపి ప్రభుత్వమే నని , ప్రతి గ్రామంలో అధికారికంగా ఉత్సవాలను నిర్వహిస్తామని అన్నారు.అనంతరం మోడీ జన్మదినం సందర్భంగా స్థానిక వృద్ధ అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్ సెల్ కన్వీనర్ పాల్వాయి భాస్కర్ రావు, మండల ప్ర.కార్యదర్శి మునుకుంట్ల గణేష్, దళి మోర్చా కార్యదర్శి శేపూరి రాజు, నియోజకవర్గ యువమోర్చా కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల దళిత మోర్చా అధ్యక్షుడు ఏర్పుల లింగస్వామి, బూత్ అధ్యక్షులు పాలకూరి రమేశ్, ఏలూరి వెంకన్న, గట్టిగుండ్ల శివ తదితరులు పాల్గొన్నారు.



# విజయభేరి సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**60 బస్సులు, 300 వాహనాలలో వేలాదిగా జనం**



**మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా మహేశ్వరం నియోజకవర్గంలోని తక్కుగూడెంలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆధ్వర్యంలో భారీ జన సమీకరణతో ఆదివారం వేలాదిగా విజయభేరికి కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, బిఎల్అర్ బ్రదర్స్ తరలివెళ్లారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు , బిఎల్ఆర్ బ్రదర్స్ తో పాటు అభిమానులు పల్లె పల్లె నుంచి విజయభేరి బహిరంగ సభకు తరలివెళ్లడంతో కాంగ్రెస్లో నూతనోత్తేజం నెలకొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత బిఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రధాత తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం అసన్నమైందన్నారు. రానున్న ఎన్నికల్లో మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి సత్తా చాటుదామన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, జానీ, రామకృష్ణ, నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జిలు మోయిజ్, అబ్దుల్లా, మస్తాన్, శ్రీనివాస్, పాదూరి ప్రసాద్, ఎంపిటిసి బెజ్జం సాయితో పాటు నియోజకవర్గ పరిధిలోని వివధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు , బిఎల్ఆర్ బ్రదర్స్ భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు నుండి భారీ సంఖ్యలో కార్లు, జీపులు, బస్సులతో శకుంతలటాకీస్, ఆర్టీసి బస్టాండ్, రాజీవ్చౌక్మీదుగా రామచంద్రగూడెం ఎక్స్ రోడ్డు నుండి హైద్రాబాద్ వైపు వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.



# స్వచ్ఛ భారత్ దివస్ ర్యాలీ



**తిరుమలగిరి 17 ప్రభాతవార్త :** స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపాల్టీ ఆధ్వర్యంలో మున్సిపాల్టీ కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా వరకు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ మాట్లాడుతూ మున్సిపాల్టీ మీతో మేము సైతం ఉంటామని ఏ సమస్య వచ్చిన తెలియజేయాలని చెప్పారు. స్వచ్ఛ భారత్ దివస్ స్వచ్ఛత హై సేవ 2023 ఇండియన్ స్వచ్ఛత లీగ్ మరియు సఫాయి మిత్ర సురక్ష పివిర్ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుందని తెలిపారు. మున్సిపాల్టీలోని ప్రజలు స్వచ్ఛత వైపు నడిపించాలని కోరారు. పట్టణంలోని మురికి కాలువలు, ఓపెన్ ప్లాట్స్, పబ్లిక్ ఏరియా, బస్టాండ్ ఏరియాలలో చెత్త సేకరణ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మార్కెట్ ఛైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సంకేపల్లి రఘునందన్రెడ్డి, వార్డు కౌన్సిలర్లు కుదురుపాక శ్రీలత, సంకేపల్లి జ్యోతి, గిలకత్తుల ప్రియలత, రిటైర్డు ఉపాధ్యాయులు బ్రాండ్ అంబాసిటర్ రహమాన్ అలీ, లయన్స్ క్లబ్ సభ్యులు కందుకూరు లక్ష్మయ్య, రామచంద్రన్గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, అనధికారులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం : ఎమ్మెల్యే







**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** జాతీయ సమైక్యత దినోత్సవాన్ని మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చెన్నయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు, మున్సిపాలిటీ కార్యాలయంలో ఛైర్మన్ తిరునగరు భార్గవ్లు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్రావు మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామిక వ్యవస్థలోకి జరిగిన తెలంగాణ సమాజ పరిణామక్రమం నేటితో 76 సంవత్సరంలోకి అడుగిడిందన్నారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరించుకొని వారి త్యాగాల ఫలితమే జాతీయ సమైక్యత జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి, మాజీ ఎఎంసి ఛైర్మన్ చిట్టిబాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య, పెద్ది శ్రీనివాస్గౌడ్, మదార్బాబా, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీద్, ఖాజామోహినోద్దీన్, ఖాదర్, అశోక్, మన్నెం లింగారెడ్డి, ఇరుగు వెంకటయ్య, ఫహిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడ రూరల్: జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అమవీరులను స్మరించుకొని వారి త్యాగాల పలితమే జాతీయ సమైక్యత జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి అమరావతి సైదులు, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, కో-అప్షన్ సభ్యులు షేక్ భాషామియా, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్రావు, కార్యాలయ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా నియమ నిబంధనలు

**మునుగోడు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా ముందస్తు ఆన్లైన్లో అప్లై చేస్తే పోలీస్ అనుమతి పొంది నియమ నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలి. వినాయక విగ్రహ ప్రతిష్ట, పందిళ్లు.. మండపాలు.. ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత పోలీస్స్టేషన్లో ఎస్హెచ్వో అనుమతి అన్లైన్లో తప్పనిసరి గా తీసుకోవాలి. వినాయక విగ్రహ ప్రతిష్ట, పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్స్టేషన్లలో తెలిపి అన్లైన్లో అప్లై చేసుకోవాలి. ప్రైవేట్ లేదా పంచాయితీ మున్సిపాల్టీకి సంబంధించిన స్థలాల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రైవేట్ స్థలం అయితే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వస్థలం అయితే పంచాయితీపంచాయితీ, లేదా మున్సిపాల్టీ అనుమతి తీసుకోవాలి. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. వారు సూచించిన నియమ నిబంధనల ప్రకారం వినాయక చవితి పందిళ్లు/ మండపాల వద్ద ఇసుక, నీళ్లను ఏర్పాటు చేసుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాలలో దీపారాధన వలన అగ్ని ప్రమాదాలు జగరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ వైర్లు, లైట్లు వినియోగంలో ఎలక్ట్రిక్ షార్ట్సర్క్యూట్ జరకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలి. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం తేది, సమయం , నిమజ్జన మార్గం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనాలు వివరాలను విధిగా తెలిపాలి. పందిళ్లు/ మండపాల వద్ద శబ్ద కాలుష్యం క్రమబద్ధీకరణ, నియంత్రణ ప్రకారం స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి. లౌడ్ స్పీకర్లను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదు. వినాయక పందిళ్లు/ వి గ్రహం పెట్టే ప్రదేశం రోడ్డుపై ఉండరాదు. బ్యానర్లు, ఫ్లెక్సీలు రోడ్డుపై రాకపోకలకు అంతరాయంగా పెట్టరాదు. వినాయక పందిళ్ల వలన ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగరాదు. ఊరేగింపులో కుల, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదు. నిమజ్జనానికి వెళ్లే వాహనంపై మద్యం, మత్తు పదార్థాలు సేవించిన వారు, మైనర్లు ఉండరాదు. వినాయక ఉత్సవ కమిటి మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం పరిస్థితి గమనించి కండిషన్లో ఉన్న బండిని, లైసెన్స్, అనుభవం ఉన్న డ్రైవర్లను ఉపయోగించండి. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా రద్దీని నివా రించేందుకు, భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి. నియమ నిబంధనల ప్రకారం విగ్రహం ఏర్పాటుచేసే నిర్వాహకులు, కమిటి సభ్యులు అవాంచనీయ సంఘటనలు తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు, కమిటి సభ్యులపైనే ఉంటుంది. తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగా సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలి.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వలిగొండ ప్రభాతవార్త:** గ్రామాలను అన్ని హంగులతో సమగ్రాభివృద్ధి పర్చడమే తెలంగాణ లక్ష్యం అని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో యాదవ, వడ్డెర, పద్మశాలి, రజక, ముదిరాజ్ సంఘాల కమ్యూనిటీ హాల్లు సిడిపి నిధులు ఒక్కొక్క కమిటీ హాల్కు రూ.5లోల చొప్పున నిర్మించనున్న భవనాల నిర్మాణ పనులు ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని, గతంఓల ఉన్న ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అన్ని కులాల వారిని సమానంగా వ్యవహరిస్తూ సమ న్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, స్థానిక సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి పిఎస్సిఎస్ ఛైర్మన్ సురకంటి వెంకట్రెడ్డి, బీఆర్ఎస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్రెడ్డి, ఎమ్మె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

గత వారం రోజులుగా సిపిఐఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఆదివారం ముగిశాయి. వారోత్స వాల ముగింపు సందర్భంగా ఆదివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి జెండాను ఆవిష్కరించి అక్కడినుండి శేరుబావి గూడెం, కొండపాకగూడెం, చౌడంపల్లి, ఎనుగుల దోరి, నార్కట్‌పల్లి, గోపలాయిపల్లి, ఔరవాణి గ్రామాలలో నిర్వహించిన ద్విచక్రవాహనాల ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1946 నుండి 1951 వరకు సాగిన వర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తే పుట్టగతులుండవని , అన్నారు. ప్రపంచ చిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడిందని ఆయన అన్నారు. పోరాటం



సమయంలో బ్రిటిష్ , రజాకార్ల చిత్రహింసలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రైతులకు అండగా ఎర్రజెండా ఉందని, అప్పుడు ఎక్కడా ఉనికి లేని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు విమోచన దినం అని, జాతీయ సమైక్య దినమని పాటించడం హాస్యాస్పదం అని అన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు. అన్ని రకాల జాతులు, మతాలవారు 4000 మంది త్యాగఫలమే వీర సాయుధ తెలంగాణ పోరాటానికి నిర్వచ నమని, వక్రీకరించడం మానకుంటే ప్రజలే తప్పక బుద్ధి చ ె బ ు త ా ర ని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి కలూకలరి యాదగిరి, సిఐటియు జిల్లా సమాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మండల కమిటి సభ్యులు దండు రవి, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, కల్లూరి కంఠమహేశ్వరం, శంకర్ రెడ్డి, నన్నేసాబ్, పంగ భిక్షం, దండు నాగరాజు, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాల పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:*



జాతీయ సమైఖ్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని అనుముల మండలం రామడుగు గ్రామంలో జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన బికుమళ్ల వెంకట నారాయణ ఉషారాణిల మనువడు శివాన్స్ అక్షరాభ్యాసం సందర్భంగా గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు కావాల్సిన పలకలు, నోట్‌పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్టా మధు సూదన్, సర్పంచ్ వెంకట్‌రాంరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీరాములు, సెక్రటరీ శంకర్, బికుమాళ్ల దత్రినేష్‌కుమార్‌సిందూ, అంగన్‌వాడీ టీచర్ అరుణ, రామేశ్వరీ, రాజ్‌పాల్, శివకుమార్, సైదమ్మ, సాయమ్మ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:*



హాలియా మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ శివవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అదివారం అనుముల మండల విశ్వకర్మ సంఘం అధ్వ ర్యంలో విశ్వకర్మ యజ్ఞమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించి, యజ్ఞాలు, యాగాలను నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు నర్సింహాచార్యులు, దేవాలయ అధ్యక్షులు చెన్నోజి మోహనాచారి, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలాచారి, స్వర్ణకార సంఘం నాయకులు శంభయ్యచారి, మునమయ సంఘం నాయకులు బొడ్డుపల్లి వెంకటాచారి,, అయా సంఘాల అధ్యక్షుల, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పరిశుభ్రతకు పాటుపడాలి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 16:*



మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించే విధంగా చొరవ చూపాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య అన్నారు. శనివారం స్వచ్ఛసర్వేక్షన్ 2.0లో భాగంగా హాలియాలోని హాలియా స్వచ్ వారియర్ టీమ్ ఎన్ఎస్‌పీ బండ్ పరిసరాలను శుభ్రం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటిని, చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణ హితం కోసం మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, వర్ర వెంకట్‌రెడ్డి, అబ్దుల్ రషీద్, మున్సిపాలిటీ, మెప్మా సిబ్బంది, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

**నకిరేకల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** నకిరేకల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి అనంతరం జాతీయ జెండాను ఎగరవేసి శాలిగౌరారం రూరల్ సిఐ రాఘవరావు, నకిరేకల్ టౌన్ సిఐ రాజశేఖర్ గౌరవవందనం స్వీకరించారు. ఎస్ఐ సుధీర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి మండలపార్టీ అధ్యక్షునిగా పబ్బు వెంకన్నగౌడ్

నియామకపత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి

*కట్టంగూర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



భారతీయ జనతాపార్టీ మండలపార్టీ నూతన అధ్యక్షునిగా మండలంలోని అయిటిపాములకు చెందిన పబ్బు వెంకన్నగౌడ్‌ను నియమిస్తూ బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఆదివారం పబ్బు వెంకన్నగౌడ్‌కు నియామపత్రాన్ని అందజేశారు. గతంలో మండలపార్టీ అధ్యక్షునిగా నూకల సుధాకర్‌రెడ్డి ఉన్న విషయం విదితమే. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా నియమితులైన పబ్బు వెంకన్నగౌడ్ మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని, గ్రామగ్రామాన పార్టీని పటిష్ట పర్చి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో, తెలంగాణలో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాననని చెప్పారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, బిజెపి కేరళ ఇన్‌చార్జి,సీనియర్ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డిలతోపాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జాతీయ నమైక్యత దినోత్సవ వేడుకలు

*డిండి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో తెలంగాణ జాతీయ సమైక్యత వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి మాధవరం సునీతా, గ్రామపంచాయతీ కార్యాలయం నందు స్థానిక సర్పంచి మేకల సాయమ్మకాశన్నలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ గిరిబాబు, సూపరింటెండెంట్ డానియేల్, ఎంపిటిసి ఎ.టి.రాధికాకృష్ణ, మత్స్యసొసైటీ చైర్మన్ మేకల కాశన్న, శేఖర్‌రెడ్డి, బాలయ్య, నిరంజన్, బాషీద్, పంచాయతీ కార్యదర్శి సతీష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట చరిత్రకు సజీవ సాక్ష్యం గుండ్రాంపల్లి

*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*




నిజాం నవాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రకు సజీవ సాక్ష్యం గుండ్రాంపల్లి అని సీపీఐ సీనియర్ నాయకులు జిల్లా లక్ష్మయ్య అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉత్సవాలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాటి పోరాట అమరులకు నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బొడిగె బకశెట్టి ఎగరవేశాడు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలకు సుమారు పది లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. దొరలు, భూస్వాములు, నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని చరిత్రలేని బీజేపీ నేడు హిందూ, ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ రైతానీగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బొడిగె సైదులు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, కేతరాజు అంజయ్య, జిల్లా యాదయ్య, సీమ అంజయ్య, జిల్లా లింగస్వామి, రెడపాక శేఖర్, రెడపాక లింగస్వామి, గోపగోని శేఖర్, రత్నం లింగస్వామి, సర్గాల అశోక్, బెదరకోట సైదులు, సీమ వెంకటేశం, జిల్లా రాజు, రవి, శంకరయ్య పాల్గొన్నారు.

## సాగర్‌లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్‌లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల కళాశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఉదయాన్నే సంబంధిత అధికారులు, ప్రిన్సిపాల్‌లు జెండా ఆవిష్కరణ చేశారు. సాగర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అనూషశరత్‌రెడ్డి, బిసి గురుకులంలో ఏటిఫీ రమేష్, పోలీస్ స్టేషన్‌లో సిఐ బీసన్న, ప్రభుత్వ ఆస్పత్రిలో భానుప్రసాద్, ఎస్సీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జున్‌రావు, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ పాండురయ్య, అభిరామేశ్వర ప్రభుత్వ ఆదర్శపాఠశాలలో శేషు, డిఏవి పాఠశాలలో ప్రిన్సిపాల్ బెల్తజార్, జెన్కో కార్యాలయంలో సిఈ మంగేష్ కుమార్ తెలంగాణ కార్యాలయంలో రమేష్‌జీలు జెండా ఆవిష్కరణ చేశారు.



# ఓట్ల కోసం సాయుధ పోరాటాన్ని వాడుకుంటున్నారు

*ిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని అఖిల భారత కిసాన్‌సంగ్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. అదివారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్‌పేట ప్లైఓవర్ బ్రిడ్జి నుండి రాజీవ్ చౌక్‌మీదుగా ప్రదర్శన చేశారు. అనంతరం అనుదితి ఫంక్షన్‌హాల్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ భూమి భుక్తి వెట్టిచాకిరీ విముక్తి కోసం కమ్యూనిస్టుల అధ్వర్యంలో సాయుధ పోరాటం సాగిందన్నారు. నైజాం నవాబులను తరిమికొట్టేందుకు ఎంతో మంది సామాన్యులు , మట్టి మనుషులు సాయిధులుగా మారి వీరోచిత పోరాటాలు నిర్వహించారన్నారు. అర్థిక రాజకీయ సామాజికపరంగా కులమతాలకతీతంగా ఈ పోరాటం సాగిందన్నారు. నేడు బిజెపి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు ఓట్ల కోసం సాయుధ పోరాటాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నైజం నవాబులు, భూస్వాములు, రజాకార్లు పెద్ద ఎత్తున భూములను తన అదీనంలో ఉంచుకొని ప్రజలపై పెత్తనం చేశారని, పలు అరాచకాలు సృష్టించారన్నారు. మొట్టమొదటి అమరుడు దొడ్డి కొరమయ్య, చాకలీ ఐలమ్మ స్పూర్తిగా రక్షణ కౌలు చట్టం అమలు చేసేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారన్నారు. నిస్వార్థంగా సాగిన ఈ పోరాటంలో వేలాదిమంది అసువులు బాశారన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే,





అందరికి సామన న్యాయం కలగాలంటే కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తెలంగాణ సాయుధ పోౖరాట యోధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి మాజీ చైర్మన్ సిడి రవికుమార్, సిపింఎ రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడావత్ రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్‌నాయక్, రాంమూర్తి, శశిధర్‌రెడ్డి, గోవర్ధన, రొండి శ్రీనివాస్, సైదులు, ఊర్మిళ, యాదగిరి, బిక్షం, సైదులు, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళకు నల్ల రిబ్బన్లతో వినూత్న నిరసన ఎఐటియూసి మద్దతు

*మిర్యాలగూడరూరల్,ెప్టెంబర్ 17 ప్రభాతవాం*

అంగన్‌వాడడీ టీచర్లు, అయాలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె అదివారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని అర్డీఓ కార్యాలయం ఎదుట చేపడుతున్న ధర్నాలలో నల్ల రిబ్బన్లతో వినూత్న నిరసన చేపట్టారు. అంగన్‌వాడీల ధర్నాకు ఎఐటియూసి మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి ఎండి సయీద్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు అయాలకు



ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వారి డిమాండ్ల పరిష్కరంయేంత వరకు చేపట్టే సమ్మెకు తమ సంఘం సంపూర్ణగా మద్దతు తెలుపుతుందన్నారు. అయన వెంట లింగానాయక్, వల్లపట్ల వెంకన్న, అంగన్‌వాడీ టీచర్లు బైరెడ్డి రాణిలున్నారు.

## దళిత కుటుంబాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

*మేళ్ళచెరువు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

మండలకేం ద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం జరిగిన బిఆర్‌ఎస్ కార్యకర ్తల సమావేశంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ దళిత కుటుంబాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతినిత్యం దళిత కుటుంబాలకు అండగా ఉంటూ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలలో పూర్తిస్థాయిలో చేస్తున్నామని అన్నారు. దళితబంధు, కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి, రైతుబంధు, వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లుఇంకా పలు అభివృద్ధి పథకాల గురించి, గ్రామాల అభివృద్ధి గురించి సుదీర్ఘంగా వివరించారు. సుమారు 100 కుటుంబాలు బిఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. ఈ కార్య క్రమాలలో సర ్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, బుస్సా లక్ష్మీశ్రీనివాసరావు, షేక్ ఇమ్రాన్, ముడెం రామలింగారెడ్డి, సూరిశెట్టి బసవయ్య, బోగాల బాలవెంకటరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, కాకునూరు శంభిరెడ్డితోపాటు పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

*హుజూర్‌నగర్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది స్వతంత్ర భారతదేశంలో హైద్రాబాద్ రాజ్యం భాగమై నేటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సూర్యాే ఎట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు హుజూర్‌నగర్ భారతీయ జనతాపార్టీ పట్టణకార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగి ంది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన అమరులను స్మరించుకున్నారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ మన రాష్ట్రం అధికారికంగా నిర్వహించకపోవడం అమరుల ఆశయాలను తుంగలో తొక్కినట్లు అన్నారు. గంగినేని రామకృష్ణ, నకిరెకంటి రాంబాబు, ముసంగి శ్రీను, ములకలపల్లి హరి, ఇంటి విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం పట్టణంలో టిడిపి పార్టీ నాయకులు నిరసనచేపట్టి ర్యాలీ నిర్వహించారు. రాజకీయాలలో అవినీతి మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని, ప్రతిపక్షాల గొంతు నొక్కే ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారనా ్నరు. చంద్రబాబు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్వాయి రమేష్, కందుల సురేష్, బెల ్లంకొండ రామజోగి, నలమాద శ్రీనివాస్, కందుల వెంకటేశ్వర్లు, షేక్ అలీ, మంజునాధ శ్రీను, యలక వెంకటేశ్వర్లు, రౌతు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రవికుమార్, హరిబాబు, సురేష్, అంజి, సతీష్, వీరభద్రం, వెంకట్‌రాంనాయక్, జాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## బైండోవర్ ఉల్లంగించిన వ్యక్తి రూ.40వేల జరిమానా

*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన నాటు సారా వ్యక్తికి రూ.40వేల జరిమానా విధించిన సంఘటన మండలంలో చేసుకుంది. మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామానికి చెందిన బనావత్ సుభాష్ సాటుసారా, బెల్లం పంపిణి చేస్తూ గత ఏడాది పట్టుబడడంతో కేసు నమోదు చేసి అప్పటి తహాశీల్దార్ ఎదుట బైండోవర్ చేవామని, కొంతకాలం నాటుసారా వ్యాపారానికి దూరంగా ఉన్న సుభాష్ నాటుసారా బెల్లం విక్రయాలు కొనసాగిస్తూ ఈనెల 10న పట్టుబడడంతో అతనిపై కేసు నమోదు చేశామని, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు మిర్యాలగూడ తహాశీల్దార్ రూ.40వేల జరిమానా విధించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అక్రమంగా నాటుసారా కాసినా, బెల్లం విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు రామకృష్ణ, లావణ్యలున్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

*త్రిపురారం,17సెప్టెంబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్య దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు,వ్యాపార,వాణిజ్య ,విద్యా సంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ సమైక్య దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార ్యక్రమలో ఎంపిపి అనుముల పాండమ్మ,తహాశీల్దార్ కార్యాలయంలో తహ సీల్దార్ గాజుల ప్రమీల,నీటిపారుదల శాఖ కార్యాలయంలో డి.కేశవ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ గుండు శోభన్‌బాబు,,మండల పశువైద్యశాలలో పశు వైద్యాధికారి డాక్టర్ శశికళ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్‌లు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,ఎంపిడివో అలివేలు మంగమ్మ, ఎంపిఓ ధూపాటి భిక్షంరాజు,నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఏపిఎం అశోక్ కుమార్, ఆర్‌ఐలు గుండెబోయిన సైదులు యాదవ్, వంగూరి ఝాన్సి,ఏఎస్‌ఐ రామయ్య, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,చిలుముల శ్రీనివాస్‌రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి

*త్రిపురారం,17సెప్టెంబర్,ప్రభాతవార్త:*



హిందువుల తొలి పండుగ అయిన వినాయక చవితి వేడుకలు హిందూ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా శాంతియుతంగా జరుపుకోవాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. నియో జకవర్గంలోని భక్తు లు,నిర్వాహకుల కోరిక మేరకు 420 వినాయక విగ్రహాలను ఆదివారం పంపి ణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నియోజకవర్గ వ్యాప్తంగా చేసే సేవా కార్యక్రమాలలో భాగంగా గణేష్ విగ్రహాలను పంపిణి చేయడం జరిగిందన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిష్టించిన విగ్రహాలకు నిత్య పూజలు చేయడంతో పాటు నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. విగ్రహాల ఉచిత పంపిణిపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రశాంత్, కలగాని భరత్, అజయ్‌వర్మ, లింగయ్య, తదితరులు ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో బీజేపి పార్టీ కార్యాలయం వద్ద బీజేపి నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం రాకముందు విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చినాక బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మజ్లీస్ పార్టీకి ఓటు బ్యాంక్ రాజకీయాలకు బయపడి విమోచన దినోత్సవం కాకుండా సమైక్య దినోత్సవం పేరిట తెలంగాణ ప్రజలను అవమాన పరుస్తుంది అని రజకర్ల నిజం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిన సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని అన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో నయా నిజం వారసుడు కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీని గద్దె దించి బీజేపిని అధికారంలోకి తీసుకురావాలని బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు. అనంతరం తుర్కపల్లి మండల



కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి హాస్పటల్లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, దొంకెన రాజు, ఆకుల రమేష్, పెండెం నర్సింహులు, మేకల శ్రీను, పాముల ప్రవీణ్, గుండబోయిన మల్లేష్, రగుల శేఖర్, ఆకుల భాస్కర్, దానబోయిన ఏల్లేశ్, భాను, కందుకూరి వేణు, గుండబోయిన మల్లేష్, బిక్షపతి, దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

బొమ్మలరామారం ప్రభాతవార్త:

జేఏసీ మండల కన్వీనర్, సీనియర్ జర్నలిస్ట్ చిలివేరు రాజమల్లారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగరవేసి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలను రజాకర్ల నుండి విముక్తి పొంది స్వేచ్ఛాయుత గాలిని పీల్చుకున్నారని రజాకర్ల ఎదురండి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎంతోమంది తెలంగాణ నాయకులు గ్రామాలలో రజాకార్ల నుండి బలయ్యారని ఆయన అన్నారు. అప్పటి ప్రభుత్వం సెప్టెంబర్ 17న భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని కలుపుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గూడ



బాల నరసింహా యాదవ్, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగోని వెంకటేశ్, బిజెపి పక్కిరు రాజేందర్‌రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, సిపిఐ ఎం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నవైన వెంకటేశం, కట్ట శ్రీకాంత్, గౌడ్ మల్లేష్, ముద్దం శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, స్థానికి ఉపసర్పంచ్ జూపల్లి భరత్, ఈటబోయిన బాలకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా 17 సెప్టెంబర్ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘంలో యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఇండియన్ స్వచ్ఛతా లీగ్ సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ నుండి లక్ష్మీనరసింహా స్వామి వారి పదాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఫ్రీ గార్బేజ్ సిటీ కార్యక్రమంలో భాగంగా పదాల దగ్గర ఉన్న చెత్తను ఎత్తి క్లీన్ చేయడం జరిగింది. అనంతరం మట్టి వినాయకుల పంపిణీ చేయడం జరిగింది. సోమవారం జరుపుకోనున్న వినాయకచవితి సందర్భంగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టివినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతిని రక్షించుకుందాం మట్టి వినాయకులను పూజిద్దాం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మెడబోయిన కాటమ్‌రాజు, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్స్ గౌలికర్ అరుణ రాజేష్, బూడిద సురేందర్, ముక్కర్ల



మల్లేష్ యాదవ్, సీసా కృష్ణ, కొఆప్షన్ సభ్యులు పేరాబోయిన పెంటయ్య, మున్సిపల్, మున్సిపాల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ స్కూల్ ఎండి.గొట్టిపర్తి భాస్కర్‌ని మెమెంటో, శాలువాతో సత్కరించడం జరిగింది.

## తుక్కగూడ విజయభేరి సభకు బయలుదేరిన మోటకొండూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు

మోటకొండూర్, ప్రభాతవార్త :



తుక్కుగూడలో తెలంగాణ ప్రదాత సోనియా గంధీ విజయభేరి సభకు మోటకొండూర్ మండల కేంద్రంతో మండలంలోని వివిధ గ్రామాల నుండి బీర్ల ఐలయ్య, యెల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం కృషి

మోటకొండూర్, ప్రభాతవార్త :



దేశంలో మునుపెన్నడూ లేని విధంగా వికలాంగుల పెన్షన్‌ను నెలకు రూ.3016 నుండి రూ.4,016కి పెంచారని సర్పంచ్ స్వప్న స్వైలాబ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాటూరు గ్రామంలో లబ్ధిదారులకు ఆసరా వికలాంగుల పెన్షన్ పెంపు ఉత్తర్వులు పత్రాలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి, సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సర్పంచ్ స్వప్న స్వైలాబ్ రెడ్డి వికలాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల స్వామి, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## దుశర్ల సత్యనారాయణ అడవిని సందర్శించిన సైంటిఫిక్ ఆఫీసర్స్

మోతె, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాఘవాపురం స్టేజ్ గ్రామంలో జాతీయ జలసాధన సమితి అధ్యక్షులు దుశర్ల సత్యనారాయణ సృష్టించిన 70 ఎకరాల అడవిని అస్సాం రాష్ట్రానికి చెందిన బైడైవర్సిటీ బోర్డు, మజదూల్ ఇస్లామ్ టెక్నికల్ అప్రుయర్ సైంటిఫిక్ ఆఫీసర్స్ ఆదివారం సందర్శించారు. సందర్శించిన వారిలో అస్సాం టీం లీడర్ డాక్టర్ ఒయినం సునంద దేవి, టెక్నికల్ అసిస్టెంట్ దూపాలి, సభ్యులు, ఉపేందర్, వెంకన్న, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

మోతె, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:



తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్ పద్మావతి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూరు ప్రభాతవార్త:

సర్వేల్ గురుకుల పాఠశాల 95 బ్యాచ్‌కు చెందిన వేణుశర్మ ఇటీవల ఆకస్మిక మృతి చెందగా వారి పాఠశాలకు చెందిన సర్వేల్ అల్ముని అసోసియేషన్ ద్వారా సేకరించిన రూ.15లక్షలను ఆదివారం వేణు శర్మ కుటుంబ సభ్యులకు సర్వేలు పూర్వ విద్యార్థి, ప్రస్తుత తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ.. సృష్టిలో అన్నిటి కన్న విలువైన బంధం ఏదైనా ఉంది అంటే అది స్నేహ బంధం ఒక్కటే అని, మరణానంతరం కూడా దానికి విడదీయరాని బంధం ఉంది కాబట్టే నేడు స్నేహితులందరూ కలిసి ఇంత పెద్ద మొత్తాన్ని ఆ కుటుంబానికి అందజేసి కుటుంబానికి చేయూత నివ్వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లేషం, కోశాధికారి వివేక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జంపాల రాజు, జాయింట్ సెక్రటరీ కృష్ణయ్య, పూర్వ విద్యార్థులు బిక్షపతి, శ్రీనివాస్, వాసు, మల్లిక్, నరేష్, సైదులు, నాగన్న, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ రైతాంగ పోరాటంపై బిజెపి దుష్ప్రచారాలను తిప్పి కొట్టండి



**గుండాల ప్రభాతవార్త:**

గుండాల భూమికోసం, భూక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, పీడిత ప్రజల హక్కుల కోసం సామాన్య ప్రజలతో బంధుకూలు పట్టించి పదిలక్షల ఎకరాల భూమిని భూమిలేని పేదలందరికీ పంచి. మూడువేల గ్రామాలను విముక్తి చేసిన నాటి వీరతెలంగాణ సాయుధపోరాట చరిత్రతో బిజెపి పార్టీకి సంబంధం లేదని చరిత్రను వక్రీకరిస్తూ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని జిల్లా సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు గోద శ్రీరాములు, యండి. జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. వీరతెలంగాణ రైతాంగ సాయుధపోరాట 75వ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో గుండాల మండలంలోని అనంతారం, సుద్దాల, మరిపడిగ గ్రామల్లో సుద్దాల హన్మంతు, అనంతుల బాగయ్య, బోయిని రామచంద్రు, యండి అబ్బాస్, సింగారం రాజయ్య, గజ్జెల్లి మల్లయ్య, గాదె రాజు, తాల్లపల్లి సత్తయ్య, పాల్వాయి రాంరెడ్డి, పాలడుగు కొండయ్య, కర్ణాల వీరస్వామి మరికొంత మంది అమరవీరుల స్మారక స్థూపాల వద్ద ఎర్ర జెండాలు ఎగురవేసి అరుణాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4వేల మంది ప్రాణాలు అర్పించి తెలంగాణ ప్రాంతాన్ని ఆనాడు జాగిర్ధారులు, దొరలు, భూస్వాములు, నిజాం రాజు వెట్టిచాకిరీ నుండి విముక్తి చేసిన మహోజ్వలమైన చరిత్రను నేటి మతోన్మాద బీజేపి హిందూ ప్రజలకు ముస్లిం రాజుకు మధ్య యుద్ధం చిత్రికరిస్తూ వక్ర భాష్యాలు చెబుతున్నారని విమర్శించారు. కులం, మతం, భాషలకతీతంగా యావత్ తెలంగాణ ప్రజలు పోరాడి సాధించిన ఈ త్యాగాల చరిత్రకు బిజెపి మతం రంగు పూయడం చాలా దారుణమని అన్నారు. ఆనాడు తెలంగాణ ప్రాంతాన్ని ముస్లింరాజు పరిపాలన కొనసాగించిన ఆయన కింద ఉన్న భూస్వాములు, దేశ్ముకులు, జాగిర్ధారులు, ఎవరని ప్రశ్నించారు. ఆ పోరాటంలో నిజాం విధానాలకు వ్యతిరెకంగా షేక్ బందగి, షోయబుల్లాఖాన్, మఖ్దూం మొహియుద్దీన్ పోరాడీ ప్రాణాలు అర్పించడం తెలియదా అని అన్నారు. ఇప్పటికైనా బిజెపి నాటి పోరాటంలో ఎలాంటి సంబంధం లేకున్నా తప్పుడు విషయాలను ప్రచారం చేయడం మానుకోవాలని లేకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఇప్పటికే వామపక్ష పార్టీలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 10నుండి అనేకమంది సాయుధ పోరాటంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ వారి యొక్క భువనగిరిజిల్లాలో కూడా అన్ని గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు ఆదిసాయిలు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిశ్చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సిపియం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ జెండాలు ఆవిష్కరణ

**గుండాల, ప్రభాతవార్త :**

మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండలం కేంద్రంలో జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జలజకుమారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గిరివర్ధన్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ సురేష్‌కుమార్, కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఎస్‌వో విజయలక్ష్మి, పాచిల్ల గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ పందుల రేఖలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఖలీల్, ఎంపీటీసీ కుంచాల సుశీల, అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రమేష్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే

## చరిత్రను వక్రీకరిస్తున్న పార్టీలు

**భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమూనిస్టులేనని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా ఎర్రజెండా నాయకత్వంలో నైజాం నవాబుల కోరలు పీకిందని యాదాద్రి భువనగిరిజిల్లా సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలో పిలాయిపల్లి గ్రామంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత రెండు వందల ఏళ్లపాటు తెలంగాణలో నైజాం సవాబుల పాలన కొనసాగుతుందన్నారు. ఇక్కడ భూములు అన్ని జమిందారులు జాగిదారులు చేతులలో ఉన్నవని గుర్తు చేశారు. తెలంగాణ ప్రాంతంలో వెట్టి చాకిరి దొరల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగింది. ఈ పోరాటం మూలంగా వెట్టి చాకిరి నుంచి ప్రజలకు విముక్తి కలిగించిదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సమారు వేలాదిమంది కమ్యూనిస్టు యోధులు మరణించారు. గ్రామాలలో వ్యక్తి నుంచి విముక్తి అయ్యాయని వివరించారు. 1946 సెప్టెంబర్ 11న సాయిదా పోరాటం ప్రారంభమై 1951 అక్టోబర్ 21 వరకు జరిగిందన్నారు. పేద ప్రజలకు 10లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు పంచి పెట్టారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధం లేని బిజేపి ఇప్పుడు ఆ పోరాటాన్ని వక్రీకరించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. వీర తెలంగాణ సాయుధ రహితంగా పోరాట చరిత్ర తెలియని మూర్ఖులు బిజేపి అధ్యక్షుడు నాటి కమ్యూనిస్టుల త్యాగాలను అవవేలన చేస్తూ మాట్లాడడం సబాబు కాదని అన్నారు. ఈ కారక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహా, గూడూరు అంజిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం,బాలరాజు, పాండు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశు, ముత్యాలు, మండల కార్యదర్శి సభ్యులు జ్యోతి, గూడూరు బుచ్చిరెడ్డి, రామచంద్రారెడ్డి, విష్ణు, మంచాల మధు, శీను తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణపతులను ఉచితంగా అందజేస్తున్న అంజయ్య

**రాజాపేట,ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ భవిశ్యత్తు తరాలకు కలుషితము లేని వాతావరణాన్ని అందించే కార్యక్రమంలో భాగంగా మట్టి గణపతులే శ్రేయస్కరమని తెలంగాణ రాష్ట్ర ఐవిఎఫ్ ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్యస్వామి అన్నారు. ఆదివారం రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 8సంవత్సరాల నుండి మట్టి గణపతుల పంపిణీ చేపట్టడం సంతోషంగా ఉందని రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలో ఏటా సమారు 3వేలకు పైగా పంపిణీ చేపట్టడం ఆదర్శనీయమన్నారు. ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ సూచనల మేరకు ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ సలహాతో ఈ కార్యక్రమాన్ని అంజయ్యస్వామి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి, జ్ఞానేందర్, మాశెట్టి శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయభేరి సభకు మోత్కూర్ కాంగ్రెస్ శ్రేణులు

**మోత్కూరు ప్రభాతవార్త:**



ఆదివారం తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరి సభకు మోత్కూర్ కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు. మండల వ్యాప్తంగా 50 వాహనాల్లో వెయ్యి మంది వరకు సభకు తరలి వెళ్ళినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పదివేల పైచిలుకు మంది వందలాది వాహనాలతో వెళ్తున్నట్లు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తొలగాలి అంటే రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్‌ని గెలిపించాలని స్వచ్ఛందంగా విజయభేరి సభకు తరలివస్తున్న ప్రజలందరికీ స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంల మండల అధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు రామచంద్ర, జిల్లా నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, నాగర్జున రెడ్డి, మైనార్టీ నాయకుడు సమీరుద్దీన్, తండ సత్తయ్య, చిప్పలపల్లి రమేష్, ఉయ్యాల అంజయ్య, శ్రీరాములు నరసింహ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ

**గుండాల ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన 18 మంది లబ్దిదారులకు గొర్రెల యూనిట్లను ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గొర్రెల పంపిణీలో భాగంగా రెండో విడత మండల కేంద్రంలో 18 మంది లబ్ధిదారులకు పంపించడం జరిగిందని, ఆలేరు ఎమ్మెల్యే సహాకారంతో మండలంలో మిగిలిన లబ్ధిదారులందరికీ గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి ప్రకాష్, పందుల రేఖ యాదగిరి, ఎంపీటీసీ సభ్యులు కుంచాల సుశీల అంజిరెడ్డి, మండల పశువైద్యధికారి డాక్టర్ ప్రత్యుషా, గోపాలమిత్ర వంగూరి గోవింద్, నాయకులు గిరికత్తుల శ్రీనివాస్, మాదరబోయిన రాంమల్లు, యూత్ నాయకులు వంగూరి అనిల్, గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్య దినోత్సవం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల సందర్భంగా ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహసిల్ధార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశనాయక్ తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్, సింగిరెడ్డి నరసంహారెడ్డి, ఎంపీటీసీలు బోరెడ్డి, వనజ హనుమంత రెడ్డి, పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, మోహన్‌బాబు, కో ఆప్షన్ రహమద్ షరీఫ్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు చెల్లించాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మధ్యాహ్న బోజన పథకం కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలు చెల్ల్ంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం నేరేడుచర్లలో కోదాటి సైదులు అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. స్కీం వర ్కర్లుగా పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ విద్యా సంవత్సరంలో మార్పు చేసిన ప్రకారం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలను జిల్లా అధికారులు వేధించడం సరైందికాదన్నారు. కార్మికులు తమ సమస్యలు పరిష్కారం చేయని సందర్భంలో సమ్మె చేసే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ



కార్యక్రమంలో మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొదమగుండ్ల నగేష్, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు మేకపోతుల కాశీ, రైస్‌మిల్ డ్రైవర్ల యూనియన్ నాయకులు ఆకుల అంజి తదితరులు పాల్గొనా న్నరు.

# వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

వినాయక చవితి పండుగ సందర్భంగా నేరేడుచర్లలో ఆదివారం సాయంత్రం వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో వనితాక్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలతకోటేశ్వరరావు విరాళంగా అందజేసిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీని జిల్లా కా ్యబినెట్ ట్రెజరీ రాచకొండ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో చేసిన గణపతి విగ్రహాలను పూజించాలని కోరారు. ఈ కార ్య క్రమంలో వాసవివనితాక్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శులు గజ ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊట్కూరి నటరాజ్, గొల్ల సుధాకర్, ఉప్పల



పుల్లయ్య, సభ్యులు పొలిశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి మోహన్, తడకమళ్ల పరమేశం, పోతుగంటి సత్యం, చక ్ర గురునాధం, దామెర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభకు తరలిన పార్టీ శ్రేణులు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:



రంగారెడ్డి జిల్లా రాజేశ్వరి నియోజకవర్గం తుక్కుగూడెలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు ఏఐసీసీ నాయకులు సోనియా గాందీ, రాహుల్ గాందీ, మల్లికార్జున్ ఖర్గే విచ్చేస్తుండగా తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు నాయకులు బారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా బాచుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కొందరు టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ సభకు వెళితే గృహలక్ష్మీ ఇండ్లు రావని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్దతి కాదన్నారు. తరలి వెళ్లిన వారిలో గోదాల రంగారెడ్డి, చింతం వెంకటేశ్వర్లు, యాట ఉపేందర్, సురభి వెంకటేశ్వర్లు, సామ సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని రాజేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయబేరి బారీ బహిరంగ సభకు తెలంగాణ పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు బారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బారీ బహిరంగ సభకు ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ, నాయకులు రాహుల్‌గాందీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మల్లికార్జున్ ఖర్గే టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్నారని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల మ్యానిపెస్టోను విడుదల చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివనాయక్, శ్రీను, భరత్, చంద్రం, గాందీ, గురవయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకలు

ఆలేరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్స వం వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రోజున స్తానిక తాహసీల్దార్ కార్యాలయంలో తాహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సెప్టెంబర్ 17 స్వతంత్ర బారతదేశంలో చరిత్రలో ఒక్క ప్రత్యేక స్థానం ఉందని 1948లో అదే రోజున హైదరాబాద్ సంస్తానము బారతదేశంలో విలీనం అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రణయ్, సీనియర్ అసిస్టెంట్ కిస్తూ, ఆర్ఐ సత్యనారాయణ, ఉపేందర్ కార్తీక్, బాస్కర్, కృష్ణ, రాజేష్, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ మోహన్, మహేస్, నవీన్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, డైరెక్టర్‌లు పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేస్, జూకంటి ఉప్పలయ్య, మదర్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ కోసం మట్టి విగ్రహాలే వాడాలి

ఆలేరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలు వాడటమే మంచిందని ఐవీఎఫ్ జిల్లా అద్యక్షులు సారాబ్ సంతోష్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఐడియా శ్రీనివాస్ కార్యాలయం ముందు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాతావరణం కాలుష్యం కాకుండా మట్టి గణనాదులను ప్రతిష్టించి ఈ నవరాత్రులు పూజలు జరపాలని కోరారు.



## గణపతి ఉత్సవాలు భక్తిగా ప్రశాంతంగా నిర్వహించాలి

మేళ్ళచెరువు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం జరిగిన గణపతి ఉత్స వాల ఏర్పాట్ల సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో, సిమెంట్ పరిశ్రమల కాలనీలలో గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్స వములు భక్తి శ్రద్దలతో, సాంప్రదాయంగా, శాస్రోక్తంగా భజన కార్యక్రమాలతో ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. అన్ని గ్రామాలలో ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రభుత్వ సిబ్బంది ఏర్పాట్ల కార్యక్రమాలలో, నిర్వహణ కార్యక్రమాలలో సహకరించాలని అన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు, గణపతి మండపాల ఉత్స వ కమిటిల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మహిళలు స్వశక్తితో అభివృద్ధి చెందాలి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



మహిళలు స్వశక్తితో అభివృద్ధి చెందాలని లయన్ ్స క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెంచికల్‌దిన్న గ్రామంలో నేరేడుచర్ల లయన్ ్స క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు శిక్షణ ముగింపు సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి శిబిరాలను మహిళలు సద్వినియోగపరుచుకొని మెళకువలు నేర్చుకున్నందుకు అభినందనలు తెలిపారు. లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలలో ఎపుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిలకర రామస్వామి,జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, లయన్ ్స క్లబ్ ఉపాధ ్యక్షులు షేక్ యూసుఫ్, సభ్యులు ఆదినారాయణతదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

అక్టోబర్ 3వ తేదీన నేరేడుచర్లలో నిర్వహిస్తున్న ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు. ఆదివారం ఆయన నేరేడుచర్లలో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ దేశంలో యువకులకు ఒకసంఘం ఉండాలని స్వాతంత్ర్యానికి పూర్వం ఏర్పడ్డ సంఘం ఏఐవైఎఫ్ అని, యువకులకు దేశభక్తితోపాటు సామాజిక బాధ్యత కూడా కలిగి ఉండాలన్నదే ఏఐవైఎఫ్ లక్ష్యమన్నారు. యువత స్వయం ఉపాధితో ఎదగాలని, క్రమశిక్షణతో నడుచుకోవాలన్నారు. సూర్యపేట జిల్లాలో ఉన్న పరిశ్రమలలో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ ఎన్నో మహత్తరమైన పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలకు ముఖ్య అతిధులుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మే ంద్ర, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు హాజరవుతున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

నేరేడుచర్లలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత జాతీయ పతాకాన్ని ప్రముఖ సామాజిక కార్యకర్త మెట్టు వేణుగోపాల్‌రెడ్డి ఎగురవేసి మాట్లాడుతూ భారతదేశం నడిబొడ్డున ఉన్న నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం కాకపోతే దేశ మనుగడకు ప్రమాదమని భావించిన అప్పటి హోం మంత్రి సర్ధార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య చేపట్టి 17 సెప్టెంబర్ 1948న నిజాం నుండి తెలంగాణను పూర్తిగా తమ అధీనంలోకి తెచ్చుకుందని స్వతంత్ర భారత్‌లో విలీనం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గెల్లి శ్రీనివాస్, తాటికొండ శ్రీనివాసరెడ్డి, మాశెట్టి వెమోహన్, బాల వెంకటేశ్వర్లు, సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, అశోక్, కోటేశ్వరరావు, తాళ్ల నరేందర్‌రెడ్డి, నీల శ్రీను, గోళ్ల శ్రీను, మోహన్‌రెడ్డి వాసు తది తరులు పాల్గొన్నారు.



# ఫణిగిరిలో వైభవంగా స్త్రీల మైత్రి వేడుకలు

*నాగారం 17 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలోని బిషప్ ప్రభుదాస్ మెమోరియల్ దేవాలయంలో సిఎస్ఐ సంఘ కాపరి జి.రత్నాకర్ ఆధ్వర్యంలో ఆదివారం స్త్రీల మైత్రి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రత్నాకర్ మాట్లాడుతూ స్త్రీలలో స్నేహ భావాలను పెంపొందించడానికి మైత్రి సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామాలలో స్త్రీలలో ఉన్న అన్యైక్యతను రూపుమాపడానికి సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీలు తమలో ఉన్న ప్రేమానురాగాలను ఒకరినొకరు పంచుకోవడానికి వీలవుతుందని ఆయన అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్స హాలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ కలమ్మ, ధనమ్మ, జయమ్మ, ఉపేంద్ర, నీలమ్మ, యాదమ్మ, గీత, వసంత,



మంజుల, శ్వేత, సారమ్మ, కృప, కల్పన, సైదమ్మ, ఉమా, లాజరు, మాణిక్యం, యాకోబు, భాస్కర్, అనిల్, కిరణ్, లక్ష్మయ్య, మణికుమార్, వినోద్, జోసఫ్, కరుణ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయభేరి సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

*నూతనకల్ 17 (ప్రభాతవార్త)*

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి తుక్కుగూడలో ఆదివారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తండోపతండాలుగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను ఇచ్చింది సోనియా గాంధీ అని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనేనని ప్రజలు తెలంగాణను ఇచ్చిన సోనియమ్మను మరవకూడదని ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తల్లి రుణాన్ని తీర్చుకోవాలని కోరారు. తరలివెళ్లిన వారిలో జిల్లా నాయకులు మల్లారెడ్డి,



సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, చంద్రకళ వెంకన్న, కృష్ణవేణి ఇస్మాయిల్, కృష్ణారెడ్డి, అంజయ్య, గణేష్, సత్యనారాయణ, యాకస్వామి, ఉపేందర్‌రెడ్డి, సాగర్, యాదగిరి, కేశవాచారి, అశోక్ యాదవ్, జనార్ధన్, శ్రీను, శ్రీనాథ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## తుక్కగూడ బహిరంగ సభకు బారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

*అనంతగిరి, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త):*

నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పిలుపు మేరకు తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు ఆదివారం అనంతగిరి మండలం నుండి బారీ సంఖ్యలో తరలివెళ్లినట్లు మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్, వైస్ ఎంపీపీ దరవాత్ రామ, అమీనాబాద్, సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నెల్లూరి వినయ్, పలువురు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయం

*అనంతగిరి, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త):*

కోదాడ పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్, ఏబీఎన్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ కుమారుడు రంజిత్ వికారాబాద్ మహావీర్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. కాగా అనంతగిరి మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ అధ్యక్షతన రంజిత్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ పట్టుదలతో ఎంబీబీఎస్ సీటు సాధించిన రంజిత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారులు కొలిచలం శ్రీను, ప్రధాన కార్యదర్శి గరిడేపల్లి రాము, కోశాధికారి గరిడేపల్లి మణికంఠ, మాజీ అధ్యక్షులు గరిడేపల్లి మురళి, కొలిచలం నరేష్, గద్దె రాంబాబు, తూనం సాయి తేజ, బానోతు రవి, అల్లు చలం పాల్గొన్నారు.



## బీజేపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి ఫలాలు

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త):*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల యువ నాయకులు తూముల సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకల రాములు, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు, నాయకులు తూముల సాయిప్రసాద్, బొగ్గు వినోద్, చిన్నపంగి నాగరాజు, రాపర్తి వెంకన్న, చామకూరి వెంకటేష్, అరె ప్రభాకర్, రంగినేని విజయ్‌కుమార్, దూబని లింగయ్య, ఒగ్గు రాములు, ఒగ్గు శ్రీనివాస్, ఎగ్గడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ రోజుకు చేరిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

*అంగన్వాడి ఆయా మృతి పట్ల నివాళులు*

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త): తమ సమస్యల పరిష్కారానికై దేశవ్యాప్తంగా చేపట్టిన అంగన్వాడిల నిరవధిక సమ్మె శనివారం ఆరో రోజులకు చేరుకుంది కాగా అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం ఉండ్రు గ్రామానికి చెందిన అంగన్వాడి ఆయా రాంబాయమ్మ ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా ఆమె పట్ల అంగన్వాడీలు సమ్మెలో పాల్గొంటూనే కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షురాలు బొలిశెట్టి బాస్కరమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యల పట్ల చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు నాగలక్ష్మి, నాగమణి, సరిత, కలమ్మ, జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.






## హైదరాబాద్ సభకు బయల్దేరిన కాంగ్రెస్ శ్రేణులు

*తిరుమలగిరి 17 (ప్రభాతవార్త)*



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ హాజరుకానున్న భారీ బహిరంగ సభకు తిరుమలగిరి మండల కేంద్రం నుండి 50 వాహనాలలో భారీ ర్యాలీతో సుమారు 1000 మంది నాయకులు, కార్యకర్తలు బహిరంగ సభకు ఆదివారం తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో పాలకుర్తి రాజయ్య, పేరాల వీరేష్, జమ్మిలాల్, హఫీజ్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## స్వర్ణకారుల యజ్ఞ మహోత్సవం

*తిరుమలగిరి 17 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎక్స్ రోడ్డులో స్వర్ణకార సంఘం సోదరులు ఏర్పాటు చేసిన విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, స్వర్ణకార సంఘం సోదరులు మల్లికార్జునచారి, మధు, సత్యనారాయణచారి, ఈశ్వరచారి, చిట్టిబాబు, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

*తిరుమలగిరి 17 (ప్రభాతవార్త)*



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యవాహ నాగరాజు నిజాం నిరంకుశ పాలన గురించి వల్లభాయ్ పటేల్ హైదరాబాదుపై సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీసు చర్య ఆపరేషన్ పోలో గురించి 565 సంస్థానాల విలీనం గురించి బ్రిటిష్ వారి నిష్క్రమణ తర్వాత జరిగిన పరిణామాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, మూల వెంకటరెడ్డి, సంతోష్, కొండ సోమయ్య, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

*తిరుమలగిరి 17 (ప్రభాతవార్త)*



సెప్టెంబర్ 17 తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ ఆదివారం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్, పాలకవర్గం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

**చండూరు రూరల్,17సెప్టెంబర్,ప్రభాతవార్త:** తెరాస ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వివిద పార్టీలకు పార్టీలకు చెందినవారు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కస్తాల గ్రామానికి చెందిన బిజెపి వార్డు సభ్యులు జాల కీర్తన రామకృష్ణ ,గంట యాదయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు చెందిన 50 కుటుంబాలు, పడమటితాళ్లకు చెందిన 10మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గులాబికండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరినవారికి అన్నివిధాలుగా అండగా ఉంటానని హామి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం సిఎం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి చెందుతుందని ,రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, కస్తాల గ్రామ సర్పంచ్ మెండు ద్రౌపదమ్మ వెంకట్‌రెడ్డి,ఎఫ్ఏసిఎస్ వైస్ చైర్మన్ గుండమల్ల



శ్రీను,ఉప సర్పంచ్ ఉరుగండ్ల వెంకటేశ్వర్లు, మాజి ఎంపిటిసి వెంకటేశం, మాజి సర్పంచ్ వెంకటేశం,కోఆప్షన్ మెంబర్స్ మెరుగు అంజయ్య,మెండు బ్రహ్మానందరెడ్డి, ఆకారపు రవి,జాల వెంకన్న,గాలెంక రాంబాబు, బండి సైదులు, గంటకంపు రంజిత్ అన్నపాక భిక్షం,కస్తాల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**కట్టంగూర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండల బిజెపి అధ్వర్యంలో విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి మండలపార్టీ మాజీ అధ్యక్షులు ముదుసు బిక్షపతి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. నిజాం నిరంకుశత్వం రజాకార్ల అరాచకత్వం నుంచి విముక్తి పొందిన హైదరాబాద్ రాజ్యంలో అటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నా తెలంగాణ ప్రభుత్వం విమోచనవాన్ని దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించక పోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా తెలంగాణా ప్రభుత్వం విమోత్సవాన్ని దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో కిసాన్‌మోర్చ జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్,



కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు పాదూరి వెంకట్‌రెడ్డి,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గున్నాల నాగరాజు,పసుల సైదులు,బీజేపీ మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ సుధాకర్, కత్తుల హన్మంతు, మండల కోశాధికారి బొడ్డుపెల్లి అంజిబాబు,సుంకరబోయిన నవీన్,ముదుసు శంకర్,నవీన్,జనార్ధన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితిని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

వినాయక చవితిని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ వీరబాబు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యా లయంలో మండల శాంతికమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలను రోడ్లపై వేయవద్దని, ప్రతి వినాయక మండలం వద్ద ప్రత్యేకంగా వాలంటీర్లను నియమించుకుని వాహనాలను క్రమ పద్ధతిలో ఉంచాలన్నారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను రోడ్లపై నిర్వహించొద్దని, వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయొద్దని కోరారు. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, కల్చరల్ ప్రోగ్రాములు ఏర్పాటు చేసేటప్పుడు మండపాల నిర్వాహకులు స్థానిక పోలీసులకు



ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా పోలీసులకు లేదా 100కు కాల్‌చేసి సమాచారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు తోటపల్లి కృష్ణ, కొత్త అఖిల్, ఎండి గౌస్, కబీర్, సైదానాయక్, నరేష్ పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలో ఫోటో పెట్టలేదని బిజెపి ఫ్లెక్సీ ధ్వంసం

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**




కొండమల్లేపల్లి మండలంలో బిజెపి పార్టీలో వర్గపోరు మరోసారి భగ్గుమంది. ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొడిగె శంభశివుడి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో శుభాకాంక్షల ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుంభం గిరిగౌడ్ ఫోటో లేకపోవడంతో తనకంటే తక్కువ క్యాడర్ కలిగినవారి ఫోటో పెట్టి ప్రోటోకాల్ విస్మరించినందుకు ఆగ్రహానికి గురై కుంభం గిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు అన్నీ చింపివేసి రభస చేశారు. మండల పరిధిలో బిజెపి పార్టీలో గత రెండు నెలల క్రితం నూతన కమిటీ ఏర్పాటులో కొందరు అసంతృప్తితో ఉండటంతో వర్గపోరు, కుమ్ములాటలు జరుగుతున్నాయి. మండలంలో బిజెపి వర్గపోరును తట్టుకోలేక కొందరు బిజెపి కార్యకర్తలు ఇటీవల ఎంఎల్ఎ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.

# విశ్వకర్మ పతాక ఆవిష్కరణ

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులోగల మల్లెగట్టుపై శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం విశ్వకర్మ పతాక ఆవిష్కరణ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విశ ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షుడు కర్నెకంటి జంగాచారి మాట్లాడుతూ విశ ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించి ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. దీంతోపాటు విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటుచేసి కార్పోరేషన్‌కు రూ.వెయ్యికోట్లు కేటాయించి ఆర్థికంగా బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మొర కిరణ , సంఘం నాయకులు మల్లోజు వీరాచారి, పగడిమర్రి నాగభూషణం చారి, పాలోజు శివ, కర్నెకంటి అచ్యుతాచారి, అందోజు కోటాచారి, బొల్లోజు వెంకటాచారి, గుంటోజు విష్ణుమూర్తి, కొండోజు వినోద్, బొడ్డుపల్లి వెంకటాచారి, కర్నెకంటి రజినీకాంత్ పాల్గొన్నారు.






# జాతీయ జెండా ఆవిష్కరణ

**చండూరు,17సెప్టెంబర్,ప్రభాతవార్త:**



జాతీయ సమైఖ్యతాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రవీందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దీపక్ శ్రీజన్,ఆర్ఐ శేఖర్ ,యాదయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంటికాలిపై నిలబడి అంగన్వాడీల నిరసన

**...వేతనాలు పెంచాలి**

**...పల్లా దేవేందర్‌రెడ్డి**

**దేవరకొండ,17సెప్టెంబర్,ప్రభాతవార్త:**



అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం దేవరకొండలో జరిగిన అంగన్వాడీల ఏడవరోజు సమ్మెలో ఒంటికాలిపై నిలబడి అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఏడురోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం సమస్యలకు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్చిన్నం చేయాలనుకోవడం సరికాదన్నారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్10 లక్షలు,ఉద్యోగభద్రత,హెల్త్ కార్డులు,భీమా వర్తింపజేయాలని అన్నారు.అదేవిదంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, మమత,జయ,నాగమణి, అరుణ,సుజాత,మనెమ్మ,సునంద ,స్వప్న,శారద, గోపిక, మహిత,పద్మ,సువార్త ,రెడ్డిబాయి,లావణ్య, జ్యోతి, కమిలి, మోతిబాయి, ఫాతిమా, చూక్లి,పార్వతి,యాదమ్మ, సొంలి,లక్ష్మి, సరస్వతి,నారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణి

**నకిరేకల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** నకిరేకల్‌లోని శ్రీ షిర్డిసాయిబాబా దేవాలయంలో వినాయక చవితి పురస్కరించుకుని ఆదివారం కస్తూరి ఫౌండేషన్ ప్రతినిధులు కడారి అనిత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# అధికారం కోసం పాకులాడుతున్న కాంగ్రెస్, బిజెపి : మంత్రి జగదీష్

**ప్రభాతవార్త సూర్యాపేట :** గడిచిన 75 ఏండ్ల కాలంలో దేశానికి, రాష్ట్రానికి బిజెపి, కాంగ్రెస్ పాలనలో ఒరిగిందేమి లేదని తిరిగి రెండు పార్టీలు అధికారం కోసం పాకులాడుతున్నాయని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో ఆదివారం జరిగిన పెన్‌పహాడ్, ఆత్మకూర్ మండలాల బిఆర్‌ఎస్ బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. అభివృద్ధే లక్ష్యంగా బిఆర్‌ఎస్ ముందుకెళ్తుంటే అధికారం కోసం కాంగ్రెస్, బిజెపిలు ప్రయత్నిస్తున్నాయన్నారు. తొమ్మిదేండ్ల బిఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం గణణీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జాగ్రత్తగా వ్యవహరించకపోతే భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. రైతుబంధుకు లక్షా 2 వేల కోట్లు నిధులను ఖర్చు చేసిన ప్రభుత్వం బిఆర్‌ఎస్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమప థకాలను ఆయన వివరించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్యప్రచారాలను ఎప్పటికప్పుడు తిట్టుకుంటారని




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, ఎంపిపిలు బిక్షం, స్వర్ణలత, జడ్‌పిటిసి అనిత, నాయకులు యుగేందర్, నర్సింహారావు, సీతరాంరెడ్డి, ప్రసాద్, జానకి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫాం సాగుకు ప్రభుత్వం పెద్దపీట



**మోత్కూరు ప్రభాతవార్త :** మోత్కూరు మండలం సదర్షాపురం గ్రామ రైతు చిలుకల కోటిలింగం వ్యవసాయ క్షేత్రంలో 5.20ఎకరాల్లో ఆయిల్‌న పామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్‌ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరై, మొదటి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు పెద్దపీట వేసిందని, రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగను విస్తరించి సబ్సిడీలపై రైతులకు మొక్కలను అందజేస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను నాటుకున్న తరువాత అంతర్ పంటలు పత్తి, కంది ఇతరతర మెట్ట పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని, ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులు డ్రిప్, మొక్కలకు డిడిలు కట్టి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, హార్టికల్చర్ అధికారి సైదులు ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి మమత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు బిల్డింగ్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- ప్రాంగణంలో పారిశుధ్య పనులు చేపట్టాలి
- హైకోర్టు న్యాయమూర్తులు వినోద్‌కుమార్, లక్ష్మణ్



**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** ఆర్ అండ్‌బి అధికారులు బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని హైకోర్టు న్యాయమూర్తులు వినోద్‌కుమార్, లక్ష్మణ్ సూచించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్మిస్తున్న నాలుగు కోర్టు హాల్‌ల భవన నిర్మాణ పనులను ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఫోర్ట్ ఫోలియో న్యాయమూర్తి సుధాలతో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన కోర్టు భవనంలో పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. కోర్టు ప్రాంగణంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్‌కు సూచించారు. ఆదివారం జిల్లా కోర్టు సందర్శనకు వచ్చిన హైకోర్ట్ న్యాయమూర్తులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, అదనపు న్యాయమూర్తులు, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, జిల్లా ఎస్‌పి.అపూర్వరావులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు జిల్లా కోర్టు సముదాయంలో నిర్మిస్తున్న నాలుగు కోర్టుహాల్స్ బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించి చర్చించారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో హైకోర్ట్ న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అదనపు న్యాయమూర్తులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హైకోర్ట్ రిజిస్ట్రార్ ఎన్.నర్సింగరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, అదనపు జడ్జిలు జయరాజు, తిరుపతి, సంపూర్ణ, ఆనంద్, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, జిల్లా ఎస్‌పి.అపూర్వరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాతంగి వీరబాబు, ఆర్‌అండ్‌బి అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్స్ ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఇన్స్యూరెన్స్ కంపెనీల నుండి వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ కాల్స్ కంపెనీ నుండి వస్తున్నాయా లేదా అనేది ముందుగా నిర్ధారించుకోవాలని అప్పుడే వాటిని నమ్మాలని బ్యాంక్ అకౌంట్ డిటైల్స్ ఇవ్వకూడదని, బ్యాకులు గానీ, కంపెనీలు గాని ఎప్పుడూ వివరాలు, ఓటిపిలు అడగరని సైబర్ చీటర్స్ నుండి వచ్చే కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు మండల ప్రజలకు ఒక ప్రకటన ద్వారా కోరారు.

## ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



**ప్రభాతవార్త సూర్యాపేట :** రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞానం, లక్ష్యసాధన, నైతిక విలువలు, ప్రకృతి పరిరక్షణ తదితర సుగుణాలను వినాయకచవితి పండుగ నేర్పుతుందని మంత్రి పేర్కొన్నారు. సకలశాస్త్రాలకు అధిపతిగా బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా భక్తి శ్రద్ధలతో ఘననాధున్ని ఆరాధిస్తారన్నారు. శాంతి, సౌభాతృత్వాన్ని వెల్లివిరిసేలా ప్రజలంతా ఆనందోత్సహాలతో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తయ్యేలా విఘ్నేశ్వరున్ని పూజించాలని మంత్రి పేర్కొన్నారు.

## గుప్త నిధుల కోసం పురాతన ఆలయంలో తవ్వకాలు



**నూతనకల్ 17 ప్రభాతవార్త :** గుప్త నిధులు ఉన్నాయనే అనుమానంతో పురాతన ఆలయాలనే టార్గెట్ చేసుకొని గుర్తు తెలియని దుండగులు గుప్త నిధుల తవ్వకాలు జరుపుతున్నారు. దానిలో భాగంగానే నూతనకల్ ఆవాస గ్రామమైన రామలింగపురం పరిధిలోని పాత ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు క్షుద్ర పూజలు నిర్వహించి మద్యపానం సేవించి ఆలయంలో తవ్వకాలు జరిపినట్లు స్థానికులు తెలిపారు. పురాతన ఆలయాలలో ఇలాంటి క్షుద్ర పూజలు నిర్వహణ జరుగుతుండడంతో గ్రామంలో ఏలాంటి ఆశ్చర్య సంఘటనలు చోటు చేసుకుంటాయోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇలాంటి చర్యలు చోటు చేసుకోకుండా అధికారులు చొరవ తీసుకోని ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## యాదాద్రీషుని సేవలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మర్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థాన సిబ్బంది శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

